నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

### వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ తూర్పు పర్యటనను జయప్రదం చేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. ఈనెల 6న మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటన నేపథ్యంలో శనివారం ఓసిటీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పర్యటన పలు అభివద్ధి పనుల ప్రారంభోత్సవాలు సంక్షేమ సభ నిర్వహణ ఏర్పాట్లపై పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే నరేందర్ దిశనిర్దేశం చేశారు. సంక్షేమ ఫలాలు పొందే లబ్ధిదారులతో ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాయకులు చూడాలన్నారు. సమావేశంలో డిప్యూటీ మేల్ రిజ్వాన షమీం మసూద్, నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీఎస్సి నర్సింగ్, పోస్ట్ బీఎస్సి నర్సింగ్ కోర్సుల్లో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి మొదటి విడత నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-మట్టేవాడ

బీఎస్సి నర్సింగ్, పోస్ట్ బీఎస్సి నర్సింగ్ కోర్సుల్లో కన్వీనర్ కోటాలో ప్రవేశాలకు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ శనివారం మొదటి విడత నోటిఫికేషన్ విడుదల చేసింది. బ్యాచిలర్ ఆఫ్ నర్సింగ్ (బీఎస్సీ నర్సింగ్ ) 4 ఏండ్ల డిగ్రీ కోర్స్, పోస్ట్ బేసిక్ బ్యాచిలర్ ఆఫ్ నర్సింగ్ 2 ఏండ్ల డిగ్రీ కోర్సుల్లో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. తుది మెరిట్ జాబితాను అదే విదంగా సీట్ల వివరాలను యూనివర్సిటీ వెబ్సైట్ లో పొందుపరిచారు. అక్టోబర్ 1 వ తేదీన ఉదయం 8 గంటల నుండి 4 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. పిడబ్ల్యుడి అభ్యర్థులతో సహా అర్హులైన అభ్యర్థులు అందరూ కోర్స్, కళాశాల వారిగా ఆప్షన్లను నమోదు చేసుకోవాలని , మరింత సమాచారానికి యూనివర్సిటీ వెబ్సైట్ www. knruhs.telangana. gov.in లో చూడాలని యూనివర్సిటీ ఒక ప్రకటనలో తెలిపారు.

# క్రమశిక్షణ గల పార్టీ కమ్యూనిస్ట్ పార్టీనే

### విప్లవాత్మక ఉద్యమానికి దిశానిర్దేశం చేయడానికి ఒక సామూహిక విప్లవ పార్టీని నిర్మించడం చాలా అవసరం

### సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య




నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులకు శాఖ కార్యదర్శులకు రెండు రోజులు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం కాగా ముగింపు రోజు ఐనా శనివారం ప్రిన్సిపాల్ గా మాలోతు సాగర్ వ్యవహరించిన ఈ క్లాస్ కి ముఖ్య అతిదులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య , రాష్ట్ర కమిటీ నాయకులు కామ్రేడ్ అబ్బాస్,లు హాజరై ప్రసంగించారు మొదటి సెషన్ టీచర్ గా సిపిఎం రాష్ట్ర నాయకులు అబ్బాస్ బోదిస్తు పార్టీ నాయకులను ఉద్యేశించి మాట్లాడరూ దేశ రాష్ట్ర రాజకీయ పరిస్థితితులు ఎలా ఉన్నాయో వివరించారు. ఇదేగాక ప్రజల ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి భారత ప్రజల ముందు తన విప్లవాత్మక కార్యక్రమాన్ని ఉంచుతుంది అని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య విప్లవం సోషలిజానికి దోపిడీ రహిత సమాజానికి మార్గాన్ని తెరుస్తుందన్నారు . భారతీయ ప్రజలను విముక్తి చేయడానికి ఇటువంటి విప్లవం రైతుతో కలిసి కార్మికవర్గం నాయకత్వం వహించాలన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, కార్మికవర్గానికి అగ్రగామిగా కమ్యూనిస్ట్ పార్టీ సామ్రాజ్యవాదం, గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానం భూస్వామ్యానికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలకు నాయకత్వం వహించాలి అని పేర్కొన్నారు. మన దేశంలో ఉన్న పరిస్థితులకు మార్క్సిజం-లెనినిజం సూత్రాలను నిర్దిష్టంగా వర్తింపజేయడం ద్వారా, పార్టీ విజయం సాధించే వరకు రాజకీయ, సైద్ధాంతిక, ఆర్థిక, సామాజిక మరియు సాంస్కతిక అన్ని రంగాలలో సుదీర్ఘ పోరాటాలు నిర్వహించాలి అని అన్నారు .

పెట్టుబడిదారీ దోపిడీ పరిస్థితులలో రాజ్యాంగం అందించిన మైనారిటీలకు హామీ ఇచ్చిన హక్కులు కూడా అమలు చేయబడవు అన్నారు . ఆర్థిక, సామాజిక రంగాలలో ముస్లిం మైనారిటీల పట్ల సమాన అవకాశాలు లేకపోవడం వివక్ష ఉందనీ. మతపరమైన అల్లర్లు ముస్లింలపై హింసాత్మక దాడులు శాశ్వత లక్షణంగా మారాయన్నారు. మైనారిటీ మతతత్వం మైనారిటీలను ఒంటరి చేస్తుందనీ అన్ని అణగారిన వర్గాల ఉమ్మడి ఉద్యమానికి ఆటంకం కలిగిస్తుందనీ అన్నారు. ప్రజాస్వామ్యం లౌకికవాదాన్ని బలోపేతం చేసే పోరాటంలో మైనారిటీ హక్కుల రక్షణ కీలకమైన అంశం. రెండవ సెషన్ బోదించడానికి ముఖ్య అతిధి గా కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య హాజరై మాట్లాడుతూ అన్ని రంగాలలో పోరాటాన్ని నిర్వహించడానికి విప్లవాత్మక ఉద్యమానికి దిశానిర్దేశం చేయడానికి ఒక సామూహిక విప్లవ పార్టీని నిర్మించడం చాలా అవసరం అని నాగయ్య అన్నారు. అటువంటి పార్టీ ప్రజా ఉద్యమాలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలలో తన పునాదిని నిరంతరం విస్తరించుకోవాలి మరియు రాజకీయంగా మరియు సైద్ధాంతికంగా దాని ప్రభావాన్ని స్థిరీకరించాలన్నారు . దీనికి ప్రజాస్వామ్య కేంద్రీకరణపై ఆధారపడిన బలమైన, క్రమశిక్షణ గల పార్టీ అవసరం ఎంతో ఉందన్నారు. దేశంలో పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ఉంటూ ప్రజల సమస్యలపై పోరడే పార్టీ ఏదైనా ఉంది అంటే కమ్యూనిస్ట్ పార్టీనే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు తాటికాయల రత్నం దాసు, మాలోతు ప్రత్యూష, మన్నూరు జ్యోతి ,గణేపాక ఓదెలు, ప్రజా సంఘాల బాద్యులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, ఉపాధ్యక్షులు రామ సందీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ ,కేవీపీఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, ఆవాజ్ కమిటీ ఏరియా కార్యదర్శి యండి అతిక్, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ఉపాధ్యక్షులు సతీష్ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు దాసారపు అనీల్, సీఐటీయూ శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కూన రాధికా మరియు శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్షుద్రపూజలకు అడ్డగా కేయూ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రోజురోజుకుకాకతీయ యూనివర్సిటీలో ఏంజరుగుతుం దో ఎవ్వరికీ అర్థం కావడంలేదు. అది విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే కేంద్రం విశ్వవిద్యాలయం. మరి దాని చాటున ఎన్నో జరుగుతున్నాయి ఓవైపు మద్యం మందుబాబులకు అడ్డాగా మా రుతుంది. మరోవైపు క్షుద్రపూజలకు నిలయంగామారింది. అంతేకాకుండా గతంలో యూనివర్సిటీలో పందులపెంపకం అనే కథనాలు కూడా చాలా వచ్చాయి. ఇప్పుడు సీతాఫలాలు దొరుకుతాయేమో అని ప్రతాపరుద్ర హాస్టల్ విద్యార్థులు చెట్లపొదల్లోకి వెళ్ళగా వారికి ఏకంగా ఏకంగా క్షుద్ర పూజలు చేసి జంతు బలి ఇచ్చిన దృశ్యాలు కనిపించాయి. ఒక్కసారిగా బెంబేలెత్తిన విద్యార్థులు యూనివర్సిటీ అధికారులు, పోలీస్అధికారులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి కేయూ కేయూ సిఐ అబ్బయ్య, ఎస్ఐ రాజ్ కుమార్, సిబ్బందిచేరుకొని విచారణ చేపట్టారు. అసలు మరి యూనివర్సిటీలో ఏం జరుగుతుంది సెక్యూరిటీ నిర్లక్ష్యమా ? లేక అధికారుల వైఫల్యమా ? ఏది ఏమైనా కూడా విద్యార్థులు మాత్రం ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. కానీ కొంతమంది విద్యార్థి నాయకులు మాత్రం ఇదంతా కూడా యూనివర్సిటీలో జరుగుతున్న విషయాలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటివి జరుగుతున్నాయేమో అనిఅభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం



నవతెలంగాణ-పర్వతగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం అని నియోజక వర్గ నాయకులు కే ఆర్.నాగరాజు అన్నారు. పర్వతగిరి మండలంలో శనివారం వరంగల్ జిల్లా కాంగ్రెస్పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్రావుఆధ్వర్యంలో మహా బైక్ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేఆర్.నాగరాజు అన్నారం షరీఫ్ దర్గాకు చేరుకుని బాబా ను కు దర్శించుకున్నారు. అనంతరం పర్వతగిరిచౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు తిరుగుతూ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం,దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పా ప్రతి ఒక్కరికి హామీ ఇచ్చారు. వర్ధన్నపేట గడ్డ గడ్డమీద ఎట్టి పరిస్థితులలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చినటువంటి తల్లి సోనియాగాంధీ కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం ఇన్చార్జీలు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, కంటెస్టెడ్ జెడ్పిటిసిలు,వివిధ హెూదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు ,గ్రామ పార్టీ సర్పంచులు ,ఎంపీటీసీలు , ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం, అస్పృశ్యత రూపుమాపాలి

### పత్తిపాకలో పౌర హక్కుల దినోత్సవం గ్రామసభ



నవతెలంగాణ-నెక్కొండ

అంటరానితనం, అస్పృశ్యతల రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని నెక్కొండ డిప్యూటీ తహసిల్దారు రవి, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సరిత తిరుమల్ అన్నారు. మండలంలోని ప్రతిపాక శివారు లావుడ్యా తండా ఎస్టీకాలనీలో శనివారం సర్పంచ్ సరితతిరుమల్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం గ్రామసభ నిర్వహించారు. చిత్ర హింసలు, క్రూరత్వం నుండి రక్షణ పొందే హక్కు వెట్టి చాకిరి నియంత్రణ బానిసత్వం నుండి రక్షించే హక్కులనే పౌరహక్కులుగా1948 డిసెంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా అమలు జరుగుతుందన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు, సామాజిక భద్రత, పాఠశాలలలో పిల్లలను చదివిపించడం, ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగాలన్నారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు జరగకుండా చూసుకోవాలని ఏ శాఖలోనైనా సంబంధించిన సమాచారం తీసుకొని వెంటనేచర్యలు చేపడతామని అందుకు పౌరులందరూ సమాచారం ఇవ్వాలని పౌర హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. సమావేశం అనంతరం సహపంక్తి భోజనం చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్స్ వాసంతి, నజీర్, సరోజన, మాంకాల యాదగిరి, తెలంగాణ శ్రీనివాస్ నాయక్, సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న, మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి రాకేష్, తిరుమల్ నాయక్, బొల్లెటట బోయిన సురేష్, బాలు, లక్పతి,బోడ ప్రవీణ్, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## నిర్మల్ జనగర్జన సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-నెక్కొండ

నిర్మల్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 3 న మోకు దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించే గౌడ జనగర్జన సభను జయప్రదం చేయాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో మోకుదెబ్బ రాష్ట్ర 3వ మహాసభ, గర్జన గోడ పత్రికను మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేల సారంగపాణిగౌడ్ అధ్యక్షతన శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్, దొనికేనా సారంగం మాట్లాడుతూ గౌడ జనాభా దమాషా ప్రకారం చట్ట సభలలో అవకాశాలు లభించడం లేదని, గీతకార్మికుల సమస్యలు పర్మకరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో కక్కేర్ల ఐలయ్య గౌడ్, బొమ్మెర శ్రీనివాస్, పలుసం నవీన్, గోపగాని బాలరాజు, గోడిశాల వెంకటేశ్వర్లు, సట్ల వెంకటేశ్వర్లు, దూపాటి చంద్రమౌళి, సట్ల రాజశేఖర్, రావుల వెంకన్న, గండు నవీన్, లింగాల వెంకన్న, బురగాని సతీష్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పెద్దకోర్పోల్ శివారు రేకుల తండా గ్రామానికి చెందిన బాదావత్ హేమ్లా (57) శుక్రవారం సాయంత్రం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు నెక్కొండ ఎస్సై షేక్ జానీ పాషా తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రేకుల తండా శివారులోని మాటులో చేపలుపట్టడం కోసం దగ్గరలోని కరెంటు పోల్ నుండి కరెంటు వైర్ తీసుకువస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయాడన్నారు. మృతుని కుమారుడు బాదావత్ బద్రు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# పంచాయతీరాజ్ శాఖలో సమ్మె సైరన్

### ఆందోళనకు దిగిన 1,651 ఉద్యోగులు, స్తంభించిన సేవలు




నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి పలుమార్లు పలు పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా అవార్డులు గెలుచుకున్నాయి. ఈ అవార్డులు గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించిన పంచాయతీరాజ్ శాఖ టెక్నికల్ విభాగంలో పనిచేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నేడు ఉద్యోగ భద్రత కరువై, పే స్కేల్ అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం నుండి సమ్మెకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, 1,619 మంది మొత్తం 1,651 మంది ఉద్యోగులు సమ్మెకు దిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయిలో పంచాయతీలలో సమాచారం అందించే విషయంలో అత్యంత కీలకపాత్ర పోషించిన మాకు పే స్కేల్ అమలు చేయకపోవడం ఏమిటని పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ప్రశ్నిస్తున్నారు. గత 13 ఏండ్లుగా పనిచేస్తున్నా, మా సమస్యలను పట్టించుకోవడం లేదని, పంచాయతీరాజ్ శాఖ మంత్రికి ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సమ్మెకు దిగారు. దీంతో పంచాయతీరాజ్ శాఖ సాంకేతిక విభాగంలో సేవలు స్తంభించాయి.

జాతీయస్థాయిలో రాష్ట్రంలోని అనేక పంచాయతీలు ఉత్తమ సేవలందించినందులకు అవార్డులు గెలుచుకున్నాయి. ఈ అవార్డులు గెలుచుకోవడంలో క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ టెక్నికల్ విభాగంలో పనిచేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కీలకపాత్ర పోషించారు. జాతీయస్థాయిలో అవార్డులొచ్చాయని గొప్పగా చెప్పుకున్న సీఎం, మంత్రులు, ఆ స్థాయికి తీసుకువచ్చిన ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించడం మాత్రం మరిచిపోయారు. అనేక మార్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సమస్యలను పరిష్కరించాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ టెక్నికల్ విభాగంలో 13 ఏండ్లుగా 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, 1,619 మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. వీరంతా ఉద్యోగ భద్రత కావాలని, పే స్కేల్ ఇచ్చి జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించాలని అనేక ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నారు.

### సమ్మెకు దిగిన ఉద్యోగులు

గ్రామ పంచాయతీలలో పారదర్శకత పెంపొందించే క్రమంలో ప్రతి పంచాయతీలో ఇంటర్నెట్ వసతి కల్పించి ఈ-పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీలలో పూర్తిస్థాయిలో ఈ-పంచాయతీలుగా మార్చారు. 2012-13లో ఈ-పంచాయతీ దరఖాస్తులను పర్యవేక్షించడానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను నియమించారు. 2014-15లో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. జిల్లాస్థాయిలో 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు పనిచేస్తున్నారు. కార్వీ సంస్థ ద్వారా 1,172 మంది ఈ-పంచాయతీ ఆపరేటర్లను నియమించి ఈ-పంచాయతీ దరఖాస్తులపై అనుభవం గడించాక ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 2016 మార్చిలో మళ్లీ వీరందరిని విధుల్లోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లకు 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి 10 శాతం నిధులు కేటాయించి రూ.8 వేలకు తగ్గకుండా వేతనాలు ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారులకు ఉత్తర్వులను సర్కార్ ఇచ్చింది. పంచాయతీలలో అవసరాల దృష్ట్యా 2018లో 447 మంది మండల కంప్యూటర్ ఆపరేటర్లను మళ్లీ నియమించారు. వీరందరికీ ఆర్జీఎస్ కింద వేతనాలు ఇచ్చారు. ఏడాది తరువాత ఆర్జీఎస్ నిధులు లేనందునా గ్రామపంచాయతీ పరిపాలన నిధులు కింద 10 శాతం నిధుల నుండి వేతనాలు ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారులకు సర్కార్ ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వుల వరకు బాగానే వున్నా వీరికి ఉద్యోగ భద్రతను నేటికీ కల్పించలేదు.

### సర్కార్ పనులన్నీ..

ఒక్క ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ 8 నుండి 10 గ్రామ పంచాయతీల పనులు చేస్తున్నారు. రాష్ట్రంలోని 12 వేల 769 పంచాయతీల రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారంతోపాటు ప్రతి సమచారాన్ని క్రోడీకరించి నివేదికలను రూపొందించి పంపుతున్నారు. పల్లె ప్రగతి, హరితహారం, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, భవన నిర్మాణం, ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్స్‌లు, నెలవారీ కార్యక్రమాలు, ఆసరా పెన్షన్ల నమోదు, ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనార్టీ కార్పొరేషన్లు, దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మీ తదితర సంక్షేమ పథకాల సమచారం, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలతోపాటు పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల సమాచారం క్రోడీకరించడం వంటి అనేక కీలక పనుల్లో వీరంతా మమేకమై పనిచేస్తున్నా మా డిమాండ్‌లను పరిష్కరించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నింటినీ ప్రభుత్వ వెబ్‌సైట్లలో నమోదు చేస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. డిమాండ్లు....

జిల్లాస్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. మహిళా ఉద్యోగులందరికీ వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులను వర్తింపచేయాలంటున్నారు.

**పే స్కేల్ అమలు చేయాలి : గడ్డం శేషాద్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్**

మన పంచాయతీలు జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా అవార్డులు గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించిన మాకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలి. మమ్మల్ని క్రమబద్ధీకరించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన అన్ని వసతులను మాకు వర్తింపచేయాలి.

# మధ్యాహ్న భోజన కార్మికులకు నిధులు విడుదల చేయాలి

### ప్రభుత్వం బకాయి పడడం సిగ్గుచేటు

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

మధ్యాహ్న భోజన కార్మికులకు నిధులను ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి గారు అన్నారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 11వ రోజున ఏకశిలా పార్కు వద్ద జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా చాడ వెంకటరెడ్డి హాజరై సంఘీభావాన్ని తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులు పేద బడుగు బలహీన వర్గాలకు మధ్యాహ్నం ఆహారాన్ని అందించడం కొరకు నిరంతరము కషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించడం కొరకు అప్పులు చేసి భోజనాన్ని తయారు చేస్తున్నారని అన్నారు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇవ్వవలసిన ప్రోత్సహకాలను అందించకుండా చేతులు దులుపుకుంటుందని అన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు వంట పాత్రలు, వంటగ్యాసు , నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పది నెలల నుండి గౌరవ వేతనము కూడా ఇవ్వకుండా వారి ఉసురు పుచ్చుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరహా నెలకు 18000 రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని ఆయన కోరారు. ప్రమాద బీమా సౌకర్యంతో పాటు కార్మిక హక్కుల సైతం మధ్యాహ్న భోజన కార్మికులకు వర్తింపచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో డి రామ్మూర్తి అధ్యక్షులు , జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మారుపాక అనిల్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి, కవిత, వైనాల విజయ, అరుణ, పద్మ, జనగాం లక్ష్మి, వనమాల కొట్టేపాక రవి, దేవా తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి ....**

పేదోళ్ల పక్షాన నిలిచేవి ఎర్రజెండా పార్టీలేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడి ఆశా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన శనివారం మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న అంగన్వాడీలు ఆశాలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. పోరాడితేనే తెలంగాణ వచ్చిందన్న విషయం ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని సబ్బండ వర్గాలు పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు తెలంగాణ పాండిచ్చేరిలలో అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసిందని విషయాలు ప్రభుత్వానికి తెలియకపోవడం బాధాకరమని అన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అధికారులు బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు అంగన్వాడీలు ఆశాలు తలుచుకుంటే ప్రభుత్వ పట్టణం అవుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు 26 వేల వేతనాలు ఆశాలకు 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డి హెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ నాయకులు మంచాల రమా తిరుపతి రాములు లక్ష్మణ్ మనోహర్ రావు రావుల తిరుపతి పాల్గొన్నారు.

## బల్దియాలో అవినీతికి బాధ్యులు ఎవరు ?

### సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్




నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతికి బాధ్యులు ఎవరు అని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ ప్రశ్నించారు. శనివారం 31 వ డివిజన్ హంటర్ రోడ్డు జేపీనగర్ లో అవినీతి తిమింగాలన్ని శిక్షించాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ బల్దియాపై అవినీతి ఆరోపణలు నిత్య కత్యంగా మారాయని ఇందుగలడు అందు లేడందువా అన్నట్లుగా అన్నివిభాగాల్లో అవినీతి రాజ్యమేల తున్నదనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయన్నారు. కేవలం కొంతమంది అధికారుల చేతివాటంతో పాలనా వ్యవహారాలు గాడి తప్పుతున్నాయని ఆరోపించారు. అధికారుల అక్రమాలతో సామాన్య ప్రజానీకం కష్టనష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, శానిటేషన్, ప్రజారోగ్య విభాగాలకు చెందిన కొందరు అధికారులు కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రజలు బల్దియా కార్యాలయం లోనే దుమ్మెత్తిపోసిన ఘటనలు చాలా ఉన్నాయన్నారు. అధికారులు ఏసీబీకి అడ్డంగా దొరికిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. అయినా బల్దియా అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదని విమర్శిస్తున్నారు. గతంలో ఇంటి నంబర్ కేటాయింపు విషయంలో ఆర్ఐతోపాటు ఓఉద్యోగి ఏసీబీకి పట్టుబడిన ఘటనలు ఉన్నాయి. బల్దియా ఎన్ని అక్రమాలు జరుగుతున్న పట్టిచుకోవడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు.

బల్దియాలో రూ.2 కోట్ల 31 లక్షల అవినీతి చేసినా రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అన్వేష్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. అలాగే అన్వేష్ వెనకాల ఉన్న చేతులను కూడా వెలికితీసి భవిష్యత్తులో మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంట్ల యకయ్య, పల్లకొండ శ్రీకాంత్, చేరిపెల్లి కుమరస్వామి, రాజు, భారతి, స్రవంతి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## దాడువాయిలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులలో పనిచేస్తున్న దాడువాయిలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ దాడువాయి కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈమేరకు శనివారం జేడీఎం మల్లేశంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, అప్పని కృష్ణలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమంలో భాగస్వామ్యం అయిన దాడువాయిలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చ లేదన్నారు.

దాడువాయిలను మార్కెట్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.35వేలు ఇవ్వాలన్నారు. దాడువాయిలను ఉద్యోగులుగా గుర్తించడం వల్ల ప్రభుత్వంపై ఎటువంటి భారం ఉండదన్నారు. ఈనామ్ లో స్కిల్ వర్కర్స్ గా పనిచేస్తున్న తాము నాలుగో తరగతి ఉద్యోగులుగా అర్హులం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాంబాబు, కోశాధికారి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యములో, మైనారిటీ సంక్షేమశాఖ, జిల్లా హనుమకొండ నుండి అర్హులైన 100 మంది మైనారిటీ అభ్యర్థుల ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు,జైనులు మరియు పారసియులు నుండి ఎస్బిఐ, బిపివో బ్యాంకు ప్రొబేషనరీ ఆఫీసర్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఈనెల 6 వరకు ఆహ్వానించబడుచున్నవి అని జిల్లామైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను వెల్లడించారు. ఉచిత శిక్షణ 30 రోజులు అనుభవజ్ఞులైన ఫాకల్టీ ద్వార అందించబడునని అన్నారు. మరిన్ని వివరములకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయములో నెంబర్ 7330990322 సంప్రదించలన్నారు.

## దళిత వాడల అభివృద్ధికి కృషి చేయాలి

### తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

దళిత వాడల్లో పేరుకు పోయిన సమస్యలపై ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు దృష్టి సారించి అభివద్ధికి కషి చేయాలి అని తహశీల్దార్ టి.వెంకటస్వామి సూచించారు. మండలంలోని రోళ్ళకల్ లో శనివారం పౌరహక్కుల దినం సందర్భంగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ప్రధానంగా తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య తదితర అంశాలపై, అలాగే అక్కడున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను స్థానిక ప్రజలు అధికారుల దష్టికి తీసుకు వెళ్లాలని అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు,రెవెన్యూ ఆర్ఐ మంద భారతి, ఏపిఎం తోట కూరి కష్ణమూర్తి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ కంజర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com



## చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ



**నవతెలంగాణ-సుబేదారి**

చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి మధురిమ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్ మాట్లాడుతూ మన ఊరిలో మనఇంటి ముందట పండిన కూరగాయలు, ఆకుకూరలు, సామలు, కొర్రలు, సజ్జలు తదితర వాటిని తీసుకుంటే మనం ఎంతో ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూడీవో మధురిమ, అంగన్వాడి సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్లు సరస్వతి దేవి, సౌభాగ్య ప్రసన్న మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పల్లాకు వినతి



**నవతెలంగాణ-వేలేరు**

మండలంలోని షోడశపల్లిలోని ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆయన నివాసంలో తెలంగాణ సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాస్ తమ 26 వేల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. సీఎం కేసీఆర్ దృష్టికి ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే విధంగా తమ సమస్యను తీసుకొని వెళ్లి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసే విధంగా కృషిచేయాలని, రెగ్యులరైజ్‌కు సమయం అవసరం అనుకుంటే తెలంగాణ రాష్ట్రంలోని 26 వేల మంది సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇస్తూ మీ సమస్య మాకు తెలుసని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# బీడు భూములను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయం



**● సాగు నీరు విడుదల చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



**నవతెలంగాణ-వేలేరు**

వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామ శివారులో ఎగువప్రాంతాలకు సాగునీరు అందించే పైపు లైన్ ద్వారా నీటిని ఎమ్మెల్సీ, రాష్ట్రరైతుబంధు సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియమకాలతో సాధించుకున్న రాష్ట్రంలో ప్రతిఎకరం తడిసేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, సీఎం కేసీఆర్ సహకారంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేసారని, సీఎం కేసీఆర్ సహకారంతోనే ఎగువ ప్రాంతాలకు సాగునీరు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌ల కు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించేందుకు ఫిబ్రవరిలో మంత్రి కేటీఆర్ తో సోడాశపల్లిలో శంకుస్థాపన చేయగా పైపులైన్ పూర్తి చేసి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పైపులైన్ ద్వారా వేలేరు, లోక్యతండా, మిరపకుంట తండా, చింతలతాండ, ఎర్రబెల్లి, ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, నారాయణగిరి గ్రామాల్లోని కుంటలు, చెరువులకు సాగునీరు అందుతుందని తెలిపారు. కన్నారం చెరువులోకి నీరందించే పైపులైన్ పనులను ఇటీవలనే ప్రారంభించినట్లు తెలిపారు. కన్నారం నుండి పిచర, వావిళ్లకుంటా తండా చెరువులకు వచ్చే యాసంగి వరకు సాగునీరు వస్తుందని హామీ ఇచ్చారు. అలాగే చిల్పూర్ మండలంలోని పలు గ్రామాలకు సైతం సాగు నీరు వస్తుందని తెలిపారు. సాగునీరు అందించేందుకు సహకారం చేసిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు, సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీరు అందించేందుకు కషి చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి మండల ప్రజలు, నాయకులు రైతులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటీసీ చాడ సరిత, పిఏసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు కాయిత మాధవ రెడ్డి, గుండ్లసాగర్ సర్పంచ్ దర్మారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతసాగర్‌లో మడిపల్లివాసి కిడ్నాప్ కలకలం

### అదృశ్యమైన యువకుడి కోసం కుటుంబ సభ్యుల గాలింపు


### అక్రమ సంబంధమే అదృశ్యానికి కారణమా ?

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

మండలంలోని అనంతసాగర్‌లో శనివారం సాయంత్రం అంతు చిక్కని అక్రమ సంబంధం స్థానికంగా చర్చనీయాంశమైంది. మడిపల్లికి చెందిన ఓ యువకుడు శనివారం అనంతసాగర్‌లో కిడ్నాప్‌కు గురైన ఘటన స్థానికులను విస్మయానికి గురిచేసింది. అదృశ్యమైన మడిపల్లి వాసి కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే మండలంలోని మడిపెల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన తుమ్మల రాజు (30) అనే యువకుడు శనివారం అనంతసాగర్‌లో మద్యంసేవిస్తూ స్థానికులకు కనిపించాడు. అయితే ఆ యువకుడికి అనంతసాగర్‌లోని మహిళకు వివాహేతర సంబంధం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కాప్రణాళికా ప్రకారం వివాహిత కుటుంబ సభ్యులు తుమ్మలరాజును ఇంటికి పిలుపించుకొని మద్యం సేవిస్తూ సాయంత్రం వరకు అక్కడే గడిపినట్లు ఆరోపణలున్నాయి. అనంతరం రాజును వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో అనంతసాగర్‌కు చెందిన మహిళ కుటుంబ సభ్యులు హత్య చేసి మృతదేహాన్ని ఆటోలో తీసుకెళ్లి ఎల్లాపూర్ శివారులోని కెనాల్‌లో పడేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే రాజు కిడ్నాప్ కేసులో హత్య జరిగిన విషయంపై పోలీసులకు సరైన సమాచారం లేకపోవడంతో దర్యాప్తును వేగవంతం చేస్తున్నట్లు తెలిసింది. హత్య జరిగిన సమయంలో ఎవరెవరి ప్రమేయం ఉంది.. ఆటోలో వచ్చిన వారు ఎవరు. ఆటోకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరిస్తే కాని అసలు విషయం బయటకు రాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కిడ్నాప్‌కు గురైన యువకుడి మృతదేహం కనిపిస్తే కానీ అసలు విషయం వెలుగులోకి రాదన్న అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## అప్పు తీసుకొని వేధిస్తున్న ఏసీపీ

### నాన్‌బెయిలబుల్ ఉత్తర్వులు జారీ చేసిన కోర్టు


Daily Status
In The Court Of III Addl. Junior Civil Judge-Cum-III Addl Judicial Magistrate Of First Class, Hanumakonda
ADIDALA SRINIVAS REDDY Versus GUGULOTH MADANLAL
Date: 05-09-2023

| | |
|---|---|
| Presentee | ADIDALA SRINIVAS REDDY, RAJA SHEKAR REDDY.E, GUGULOTH MADANLAL |
| Business | Accused called absent. ... Complainant present. Cal on 29.11.2023. |
| Next Purpose | HEARING |
| Next Hearing Date | 29-11-2023 |

III Addl. Junior Civil Judge-cum-III Addl. Judicial Magistrate of First Class, Hanumakonda



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

పోలీసుశాఖలో పనిచేస్తున్న ఓ ఉన్నతాధికారి బాధితుడి దగ్గర అప్పు తీసుకొని వేధింపులకు గురిచేస్తున్న విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. తన అప్పుతీర్చాలని బాదితుడు పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు ఆ పోలీసు ఉన్నతాధికారి నాన్‌బెయిలబుల్ ఉత్తర్వులు జారీ చేసింది. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చాలని సుబేదారి పోలీసులకు ఆదేశాలు జారీ చేసినట్లు బాధితుడు వాపోతున్నాడు. బాధితడు అడిదల శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం పోలీసు శాఖలో ఏసీపీగా పనిచేస్తున్న గుగులోతు మదన్‌లాల్ తన వద్ద రూ.13 లక్షలు అప్పుగా తీసుకున్నాడని తెలిపారు. మొదటగా రెండు చెక్కులపై తప్పుడు సంతకాలు చేసి తనను తప్పుదోవ పట్టించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా సదరు ఏసీపీ రెండు చెక్కులు వాపస్‌తీసుకొని ఒరిజినల్ సంతకంతో తిరిగి మరో చెక్కు అందజేసినట్లు బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తన వద్ద అప్పుగా తీసుకున్న రూపాయలను తిరిగి చెల్లించాలని పలుమార్లు కోరినప్పటికి చెల్లించకుండా తనపై అట్రాసిటి కేసుపెడతానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై కోర్టును ఆశ్రయించగా సదరు ఏసీపీ మదన్‌లాల్ తనకు కొంతమొత్తాన్ని చెల్లించాడని మిగతా డబ్బు చెల్లించాలని కోర్టును ఆశ్రయించగా సదరు ఏసీపీ కోర్టుకురాకుండా డబ్బులు చెల్లించకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆయన వాపోయాడు. అయితే ఇటీవల కోర్టునుంచి సదరు ఏసీపీ మదన్‌లాల్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ సుబేదారి పోలీసులకు ఆదేశాలు జారీ చేసినప్పటికి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కోర్టుకు హాజరుకాకుండా తనకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు తనకు న్యాయం జరిగేలా చూడాలని సదరు ఏసీపీ నుంచి ప్రాణరక్షణ కల్పించాలని బాధితుడు మొరపెట్టుకుంటున్నాడు. ఈవిషయంపై త్వరలోనే డీసీపీని కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తానని బాధితుడు శ్రీనివాస్ వెల్లడించారు. ఈ విషయంపై ఏసీపీ మదన్‌లాల్‌ను ఫోన్‌లో వివరణ కోరగా ఈ కేసు కోర్టులో ఉందని కోర్టు ఉత్తర్వుల మేరకు నేను నడుచుకుంటానని తెలిపారు.

## వాగ్దేవిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ఈరోజు వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్, వరంగల్ ట్రాఫిక్‌పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ ఎం.భోజరాజు, హనుమకొండ ట్రాఫిక్ సీఐ ఎం.సీతరెడ్డి, కాజీపేట్ వరంగల్ సీఐలు ఎం.వెంకన్న, కే.సుజాత, ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ జన్ను శ్యామ్, ఫార్మసీ ప్రిన్సిపాల్ అయినా సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏసీపీ భోజరాజు ఎం.సీతరెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితిలో ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ, విద్యార్థులు ఫ్యాకల్టీ డ్రైవింగ్ స్కూల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువస్తాం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతీయూత్ కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులై సైనికుల వలే కృషి చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బీమా వినయ్‌కుమార్ అన్నారు. శనివారం పశ్చిమ నియోజకవర్గం 4 డివిజన్ పెద్దమ్మ గడ్డలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కూడా కంకణబద్ధులై నడుం బిగించాలి. కెసిఆర్ పాలన కేవలం ఇంకా రెండునెలలు మాత్రమే ఉంది, కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం యూత్ కాంగ్రెస్ నాయ కుల ఆధ్వర్యంలో పెద్దమ్మ గడ్డలోని ప్రతి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రమేష్, అనిల్, కలకోట్ల నిశాంత్, సదరం సురేష్ ,శ్రీను ఇనుములఅజయ్, హనుమకొండ అర్జున్, గౌతమ్, దరిగి ఐలన్న, పంగ రవి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమదోపిడి చేస్తున్న ప్రభుత్వం

**● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి**



**నవతెలంగాణ-సుబేదారి**

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడికి రాష్ట్ర ప్రభుత్వం గురి చేస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా డిఈవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొట్ల చక్రపాణి మాట్లాడుతూ 2022 మార్చి 15న ముఖ్యమంత్రి కే సి ఆర్ అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా రూ.2వేలు పెంచుతున్నట్లు ప్రకటించి జీఓ 8 ని విడుదల చేశారు. కానీ కార్మికులు పెరిగిన జీతం ఇంతవరకు ఇవ్వలేదు. పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదు. దీంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి చెల్లించాలని, పెండింగ్ బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసి పెట్టిన వారికి బిల్లులు రాలేదని దీంతో కార్మికులు అప్పులపాలైనారు. తెచ్చిన అప్పుల వడ్డీలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇప్పుడున్న మెనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని పైగా కొత్త మెనూ మిక్స్ వెజిటబుల్ కర్రీ, వెజిటబుల్ బిర్యానీ, వారానికి 3 కోడుగ్రుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెనూ పెట్టడం సాధ్యం కాదని అన్నారు. కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా పాత మెనూనే కొనసాగించాలి, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఓ నెం. 8 ప్రకారం వేతనాలను ఎరియర్స్ తో సహా చెల్లించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. గుర్తింపు కార్డులు ,అంగన్వాడి సెంటర్లకు చేస్తున్నట్లు కోడిగుడ్లు సరఫరా చేయాలని, సరిపడ గ్యాస్ ఇవ్వాలని,వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రమాద బీమా, పిఎఫ్ , ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెను ఉధతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ నాయకురాలు శాంత ,పద్మ, పర్వీన, ప్రేమలత, సంధ్య కొమరమ్మ ,కిరిట, సరిత, కొమరమ్మ, సునీత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : దాస్యం



**నవతెలంగాణ-హనుమకొండ**

తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య తెలంగాణ లక్ష్యం సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సీఎం సహాయనిధి చెక్కులను ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్‌కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఒకవైపుసంక్షేమం మరొకవైపు అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 66 వేల కుటుంబాలు ఉంటే 51వేల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసేటువంటి ఏదో ఒకపథకం అందుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ ముఖ్యంగా అనారోగ్యంబారిన పడినటువంటి వారికి ఈ ప్రభుత్వం ఉంటుందన్నారు. మరి కొద్ది రోజుల్లో ఎలక్షన్లు రానున్నాయని మీలో ఒక కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 91మంది లబ్దిదారులకు రూ. 94లక్షలు గలచెక్కులను అందజేశారు. ఆపద కాలంలో అండగా ఉంటున్నటువంటి మీకు ఎప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎలక్షన్లప్పుడు వచ్చే వారిని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర రాజుయాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌అజీజ్ ఖాన్, కూడా మాజీ చైర్మ న్ మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, వివిద డివిజ న్లకు సంబంధించిన కార్పొరేటర్లు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద దళితులకు ఇళ్లు మంజూరు చేయాలి

**నవతెలంగాణ-శాయంపేట**

శాయంపేట మండల పరిధి లోని గ్రామాల్లో ఇండ్లు లేని నిరు పేదదళిత కుటుంబాలకు గృహల క్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూ రు చేయాలని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిదిలో చాలా కుటుంబాలకు సొంత ఇండ్లు కట్టుకునే స్తోమత లేక చిన్న చిన్న గుడిసెలలో నివసిస్తున్నట్లు తెలిపారు. రెక్కడితేనేగాని డొక్కానిండే పరిస్థితిలో చాలా కుటుంబాలు ఉన్నాయని, ప్రతి దళిత కుటుం బాలకు గృహలక్ష్మి క్రింద ఇండ్లు మంజూరు చేయాలని తెలిపారు. ఒక్కవేళ గహలక్ష్మి పథకం క్రింద దళితుల కు ఇండ్లు ఇవ్వని పక్షం లో అన్ని దళిత కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు బొట్ల కుమార్, కేవీపీయస్ మండల నాయకులు సుమన్, సునీల్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**నవతెలంగాణ-హనుమకొండ**

గత 18ఏళ్లుగా కనీస వేతనం లేకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫిక్స్‌జీతం నిర్ణయించి అమలు చేయాలని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి చిన్నేబోయిన శ్రీవాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.యాకూబీ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 6 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం కాలేజీ జంక్షన్‌లో మనవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు పారితోషికాలు కాకుండా ఫిక్స్ జీతం నిర్ణయించి అమలు చేయాలని గత కొన్నేళ్లుగా పోరాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ జీతం ఇవ్వకుండా పారితోషాలు కేవలం రూ.9,750/-లు మాత్రమే కొద్దిమందికే పనిని బట్టి ఇస్తూ ఆశలతో బండెడు చాకిరి చేయించుకుంటుందని వారు అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యం లో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారు. కావున ఆశాలకు పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు,ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు, మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ విరికి వర్తింపచేయాలని. ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం, వెయిటేజీ మార్కులు నిర్ణయం చేయాలని,మట్టి ఖర్చులు రూ.50,000/-లు చెల్లించాలని పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదాని, టిబి, స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని, టి.బి. లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని 32రకాల రిజిష్టర్‌లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన 5 ఏళ్ల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, ప్రసూతి సెలవులపైన సర్క్యులర్‌లు వెంటనే జారీచేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు రమ, మహేశ్వరి, ఎల్లమ్మ, స్వప్న, శ్వేత, పుష్ప, పద్మ, కోమల, స్వరూప, రాణి సరిత, రాధా, లతా, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలి



**● టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్**

**నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా**

మత్స్యకారుల సంక్షేమానికి రూ.5000 కోట్లు కేటాయించాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అన్ని రాజకీయ పార్టీల నాయకులను డిమాండ్ చేశారు. కుమార్‌పల్లి చేపల మార్కెట్ వద్ద తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ అధ్యక్షతన అక్టోబర్ 3న చలో మత్స్య భవన్ హైదారబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి రాబోయే ప్రతి బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తామని హామీ ఇస్తూ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు ఈ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో సీట్లు కేటాయించాలని, అట్ల ప్రకటించని పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో మత్స్యకారులందరూ సంఘటితంగాచట్టసభల్లో సీట్లు పొందే విధంగా, బడ్జెట్‌లో నిధులు కేటాయించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు నిలదీయాలని, కలిసి ఉద్యమాలు చేయాలన్నారు. ఇందుకోసం అక్టోబర్ 3న మత్స్యకారుల సమస్యలపై చలో మత్స్య భవన్ మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పెద్ద సంఖ్యలో జిల్లా లోని మత్స్యకారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందే ఎన్‌సీడీసీ/ఎన్ఎఫ్‌డీబీ ల ద్వారా రెండో విడత రుణాలుగా రూ.1000కోట్లతో 64 రకాల సంక్షేమ పథకాలు 90శాతం సబ్సిడీతో అందించాలి, ప్రతి మత్స్యకార సొసైటీకి రూ.10 లక్షలు, ప్రతి మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీకి, మహిళా మత్స్య సొసైటీకి 5లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించాలన్నారు.

ప్రతి మత్స్య సొసైటీకి జల వనరులకు సరిపడేంత నాణ్యమైన ఉచిత చేప రొయ్య పిల్లలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో తేడా వస్తే ఆ సంస్థలను బ్లాక్‌లిస్టులోపెట్టి వాటిపైచర్యలు తీసుకోవాలన్నారు. మత్స్య కారుడు, మత్స్యకారిణి మరణిస్తే తక్షణ ఆర్థిక సహాయం కింద వారం రోజుల్లో లక్ష రూపాయలు, తీవ్ర గాయాలు అయితే రూ.50 వేలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదు కోవాలన్నారు. మత్స్యకారుడు, మత్స్యకారిణి మరణిస్తే ఇన్సూరెన్స్ ఎక్స్‌గ్రేషియోలను సులభతరంగా రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్ వెంటనే అందించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులందరికీ ప్రతినెల రూ.5వేల వద్ధాప్య పింఛన్ ఇవ్వాల్సన్నారు. ప్రతి మత్స్యకార గ్రామంలో 5 గుంటల భూమి కేటాయించి, రూ.20 లక్షలతో సామాజిక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలన్నారు. ప్రతి కార్పొరేషన్ డివిజన్‌లలో శాశ్వత హోల్ సెల్/రిటైల్ చేపల మార్కెట్లు నిర్మించి, ప్రజలకు పోషకాహారం మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో టీఎంకేఎంకేఎస్, ముదిరాజ్, జిల్లా సహాయ కార్యదర్శి నీలం భానుచందర్, చంద్రగిరి అనితాదేవి, జిల్లా నాయకులు కుమారక్క, వెంగళ సమ్మక్క, సమ్మక్క, సురేందర్, స్వామి, మిట్టపల్లి ఉపేంద్ర, లాడే విజయ, పిట్టల సక్కమ్మ, ఇప్పసుధీర్, బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే కేవైసీ



**నవతెలంగాణ-శాయంపేట**

కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రతకార్డులోని సభ్యులందరూ విధిగా రేషన్ షాపులలో ఈ-పాస్‌మిషన్లలో కేవైసీ చేసుకోవాలని ఆదేశాలను జారీచేసింది. దీంతో రేషన్ షాప్‌లలో ఈపాస్ మిషన్ల ద్వారా రేషన్‌డీలర్లు కేవైసీ నమోదు చేస్తున్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని రేషన్‌డీలర్ అమ్మ భద్రమ్మ రేషన్ షాపులలో కేవైసీ చేస్తుండగా, ఆమె కుమారుడు సామాజిక సేవకుడు అమ్మ అశోక్ గ్రామంలోని వికలాంగులు, వద్ధులు, మానసిక వికలాంగుల ఇంటి వద్దకు వెళ్లి ఈ పాస్ మిషన్ ద్వారా వేలిముద్రలు సేకరించి కేవైసీ చేస్తున్నారు. వికలాంగులను దష్టిలో పెట్టుకొని వారి వద్దకే వెళ్లి 25 మందిని కేవైసీ చేసినట్లు అశోక్ తెలిపారు.

నవతెలంగాణ
3
జనగామ
ఆదివారం అక్టోబర్ 1, 2023 www.navatelangana.com

## అధికారంలోకి వస్తాం-హామీలు నెరవేరుస్తాం : కొమ్మూరి



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మాజీ శాసనసభ్యులు, టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన జనగామ మండలం షామీర్పేట, పసరమడ్ల గ్రామాల్లో తిరుగుతూ ఇటీవల హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో జరిగిన సమావేశంలో పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై అవగాహన కల్పించారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఉదయం నడకకు వచ్చిన వారిని, అటుగా వెళ్తున్న వివిధ గ్రామాల ప్రజలతో ఆయన ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, మీడియా ఇంచార్జ్ పిట్టల సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాత పుస్తకాల పంపిణీ



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో శనివారం స్థానిక వీవర్స్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేశారు. క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి లయన్ లేడీ శ్రీరామ్ సంధ్యారాణిల పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ బాబు అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సేవ ఎంత చేశామని కాదని, ఎందరికీ ఉపయోగపడ్డామన్నది ముఖ్యమన్నారు. ప్రధానోపాధ్యాయుడు నాగరాజు సేవా కార్యక్రమం చేసిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గాదె వెంకటేశ్వర్లు, దాసరి సుమన్, బొంతపల్లి నాగ రాజు, రామ్ తేజ, చల్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపద రైతులకు ఎంతో ముఖ్యం

### గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేష్ అగర్వాల్

**నవతెలంగాణ-దేవరుప్పుల**

రైతులకు పశువులు ఎంతో ఉపయోగకరంగా ఉంటు రైతును ఆర్థికంగా మానసికంగా భరోసా ఇస్తాయని రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు.మండలంలోని చిప్పరాళ్ల బండ తండాలో పది మంది రైతులకు ఇరవై కోడెదూడలను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నెముక అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఇక గొప్ప సంపదలేదన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చు అని, ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో అనేకచోట్ల రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణీ చేస్తున్నాము.ఆసక్తి ఉన్న రైతులకు మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని మహేష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ దుర్గం రోజా, గ్రామసర్పంచ్ భూక్యా శ్రీను, గోశాల ప్రతినిధులు లాకవత్ అశోక్, భూక్యా లక్కు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చండి

**నవతెలంగాణ-జఫర్‌గడ్**

పేదింటి వైశ్యులను ఆదుకునేందుకు వైశ్య ఫెడరేషన్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఏళ్ళు గడుస్తున్నను.. ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చలేదని, జనగామ జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు చిట్టిమళ్ళ కష్ణమూర్తిపేర్కొంటూ తక్షణమే పేదింటి వైశ్యులనుఆదుకునే దిశగా సీఎం కషి చేయాలని డిమాండ్ చేసారు. ఫెడరేషన్ సాధన కోసంఆర్య వైశ్య రాష్ట్ర నాయకత్వం హైదరాబాద్‌లో శనివారం చేపట్టిన దీక్షకు మద్ధతుగా శనివారం మండల కేంద్రం నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు ప్రత్యేక బస్సులో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా చిట్టిమళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది ఆర్యవైశ్యులుపేదరికంలో మగ్గుచున్నారన్నారు.ఎలాంటి రిజర్వేషన్ సౌకర్యాలు లేకపోవడం వలన చదువులకు, ఉద్యోగాలకు ఆర్యవైశ్యులు దూరమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.ఆర్యవైశ్యులను ఆదుకుంటామని కేసిఆర్ హామి ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు.తక్షణమే ఆర్యవైశ్య ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి పదికోట్ల కార్పస్ ఫండ్ నుఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కాగా ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు ఆర్యవైశ్యనాయకులు రేవూరి రమేష్, బోనగిరి శ్రవణ్ కుమార్,అంచూరి యుగంధర్, దాంశెట్టి రామయ్య,దొడ్డ రమేష్, గందె సోమన్న, కొనిశెట్టి వెంకన్న, బెలిదె హరిశంకర్ తరలివెళ్ళారు.

## రైతు రుణమాఫీ కోసం రైతుల ఆందోళన...

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

తెలంగాణ ప్రభుత్వం 2018 నవంబర్ 11 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేసి రుణ విముక్తులను చేస్తామని చెప్పి మళ్లీ ఎలక్షన్లు వచ్చే టైం కు కూడా ప్రభుత్వానికి ధ్యాస లేకుండా పోయింది. ఎలక్షన్లు సమీపిస్తున్న సమయంలో రుణ మాఫీ గుర్తుకొచ్చి గత నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ సెప్టెంబర్ 15 వరకు బ్యాంకులలో లక్ష రూపాయలు ఉన్న రుణలను మొత్తం మాఫీ చేస్తామని చెప్పి నప్పటికీ సెప్టెంబర్ 30 వరకు కూడా బచ్చన్నపేట మండలంలో సెంట్రల్ బ్యాంకులో తీసుకున్న రైతుల రుణాలు 10% కూడా రైతుల రుణాలు మాఫీ కాకపోవడంతో ఒక్కసారిగా రైతులు చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. అప్పుడే అటువైపు వస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్ ను రైతులందరూ ఒక్కసారిగా నిలదీయడంతో అక్కడికి చేరుకున్న ఏవో మాకు నిన్ననే లిస్టు వచ్చింది. ఆ లిస్టులో ఉన్న ప్రకారం రాబోయే రెండు మూడు రోజులలో అందరి రైతులకు రుణమాఫీ అయ్యే విధంగా చూస్తామని తెలపడంతో ఇక్కడికి చేరుకున్న రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ మూడు నుండి ఎలక్షన్ కమిషన్ సభ్యులు రాష్ట్రానికి వచ్చి వివిధ పార్టీల సభ్యులతో చర్చలు జరిపి ఎనిమిది తారీకు ఎలక్షన్ కోడ్ రాబోతుండడంతో ఇప్పటికిప్పుడు ఎలక్షన్ కోడ్ వస్తే రైతుల రుణమాఫీ అవ్వడం కష్టమని వెంటనే బ్యాంకులో, అగ్రికల్చర్ కార్యాలయంలో తగినంత సిబ్బందిని పెట్టుకొని రైతులకు చెందాల్సిన రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రెండు మూడు రోజులు వేచి చూసి అగ్రికల్చర్ కార్యాలయం ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల ఎల్లయ్య, రైతులు నరసింహారెడ్డి,ఎల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, రాగిరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గుంట మొగ్గాలు బదులు స్టాండ్ మగ్గాలు : జనగామ హ్యాండ్లూమ్ ఏడి చౌడేశ్వరి

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

బచ్చన్నపేట మండల కేంద్రంలో పద్మశాలి భవన్ లో శ్రీ సిద్దేశ్వర సిల్క్స్ సొసైటీ సర్వసభ్య సమావేశములో జనగామ హ్యాండ్లూమ్ ఏడి చౌడేశ్వరి పాల్గొని పలు విషయాలపై మాట్లాడుతూ కొత్త జియో ట్యాగ్ నెంబర్లు సర్వే చేసి ఇస్తామని అన్నారు. చేనేత మిత్ర డబ్బులు అందరికి వచ్చే విధంగా చేస్తానని చెప్పారు. పొదుపు పథకం స్కీం లో అందరూ చేరాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. చేనేత బీమా 65 సంవత్సరాలకు వర్తించే విధంగా కల్పించినందుకు ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు.అనంతరం మేడంకు సంఘ సభ్యులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గణపురం నాగేష్ కొండ సిద్దయ్య, మంగళపల్లి కృష్ణమూర్తి మచ్చ నరేందర్ గుర్రపు బాలరాజు వల్లాల శీను పాస్ కంటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన లిమ్రా గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ తరపున ముఖ్యఅతిథిగా ముత్యాలు హాజరై బచ్చన్నపేట మండలంలోని బూతు స్వశక్తికరన్‌లో భాగంగా శక్తి కేంద్ర ఇన్చార్జిల, బూత్ అధ్యక్షుల జాబితాను వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి మాట్లాడుతూ పార్టీ విధివిధానాల గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెండెం నగేష్, నరేందర్ రెడ్డి, పోతుల వెంకటేష్, శక్తి కేంద్ర ఇంచార్జీలు పరంధామా, నారాయణ, బూతు అధ్యక్షులు జలంధర్, భాస్కర్, రమేష్, పాండు, కేశయ్య, రాంబాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన సర్పంచ్



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో నిర్వహించే క్రీడా పోటీలకు కొన్నె పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను కొన్నె సర్పంచ్ వెంకట్ గౌడ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని సర్పంచ్ ఆకాంక్ష.పాఠశాల పేరును నిలబెట్టాలి.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శోభా రాణి, పీఈటీ శేఖర్, ఇతర ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు దశరథ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్‌గా గద్ద రాజు

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

జనగామ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గా గద్దరాజును నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అందజేశారు. అనంతరం ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ వారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తానని అన్నారు పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో అందరూ సహకారంతో పార్టీని ముందుకు తీసుకువెళ్తానని అన్నారు.

# తెలంగాణలోనే కుల వృత్తులకు గౌరవం

**పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**
**అభివృద్ధి సంక్షేమాల ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి**
**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు**



**నవతెలంగాణ-దెస్క్**

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కులవృత్తులకు ప్రత్యేక గౌరవం దక్కిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో గల సోమనాథ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం తరుపున నిర్మించనున్న పద్మశాలి కళ్యాణ మండపం, భవనం నిర్మాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కుల వృత్తులకు అన్యాయం జరిగిందన్నారు.కుల వృత్తులను గత పాలకులు విస్మరించారని తెలిపారు. పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పద్మశాలీలు ఒక్కసారి ఆలోచించుకోవాలని సూచించారు. పద్మశాలి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను తయారు చేసే బాధ్యత కల్పించారన్నారు. నేతన్నలకు పని కల్పించి వారు గౌరవంగా బతికేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో వలస జీవులుగా మారుతున్న నేతన్నలను తిరిగి రాష్ట్రానికి రప్పిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మెగా టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొడకండ్లలో అక్టోబర్ 6న మినీ టెక్స్టైల్ పార్కుకు శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. పద్మశాలీ బిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు చేసిన ఉద్యమాన్ని మంత్రి గుర్తు చేశారు. స్వాతంత్ర సమర యోధుడు, పద్మశాలి ముద్దు బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీతో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనే భాగ్యం తనకు లభించిందని తెలిపారు. త్వరలో నల్ల నరసింహులు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను పాలకుర్తిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పద్మశాలి, నేతన్నలకు పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. పద్మశాలీల కోసం నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి 40 లక్షలు ఖర్చు అవుతాయని, ప్రస్తుతం 20 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని ప్రజల ముంగిట్లోకి తీసుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, పద్మశాలి సంఘం నాయకులు దేవసాని కపాకర్, పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, పోగు చిరంజీవి, కూరపాటి సుదర్శన్, పోగు రుసెంద్రం, ఆర్యభట్ట విద్యాసంస్థల అధినేత భారత నరేష్ చంద్ర, భైరు భార్గవ్, బిర్రు సోమేశ్వర్,పద్మశాలి సంఘం దేవరుప్పుల మండల అధ్యక్షుడు పాము మోహన్ లతోపాటు ప్రజాప్రతినిధులు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలోనే ఉంటా... మరో సారి అవకాశం ఇవ్వండి

### కేసీఆర్, కేటీఆర్‌ను కోరిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



**నవతెలంగాణ-దెస్క్**

ప్రమోషన్ల మీద మోజు లేదు. ప్రజాసేవలో ఉంటా తమకు మరొకసారి పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని సీఎం కేసీఆర్ కేటీఆర్‌లను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వేడుకున్నారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడారు. జనగామ నియోజకవర్గంలో మరోసారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచేందుకు ఇంకా ఎలాంటి పనులు చేయాలో తమ అభిప్రాయాలను తెలియ చేయాలని చెప్పారు. దీంతో జన్మ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచులు, జెడ్పిటిసిలు కొందరు పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి సీఎం కేసీఆర్ మరొకసారి అవకాశం ఇచ్చి టిక్కెట్టు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎలాంటి వర్గాలు లేవన్నారు. కానీ కొంతమంది ఈ మధ్యనే మూడు వర్గాలుగా తయారు చేసి పార్టీ క్యాడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. తమది ఏ వర్గం కాదని కెసిఆర్ వర్గమే అన్నారు. అలాగే తాను కేసీఆర్‌లో ఆకృతినై ఉన్నానని తెలిపారు.నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కేడరు తమను మరొకసారి ఎమ్మెల్యేగా చూడాలని కోరుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు జనగామ నియోజకవర్గంలో అనేక అభివద్ధి పనులు చేపట్టానన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవకాశాలం కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ ఓకల జమున, జనగామ మార్కెట్ చైర్మన్ బి.సిద్ధిలింగం, నర్మెట్ట జెడ్పిటిసి శ్రీనివాస్ నాయక్, కౌన్సిలర్లు పాండు, శ్రీను సర్పంచులు పాల్గొన్నారు.



## బైక్ దొంగ అరెస్ట్, రిమాండ్

**నవతెలంగాణ-తరిగొప్పుల**

మండలంలోని బొత్తలపర్రె శివారు బొడ్రాయితండాకు చెందిన ముడికె చందర్ ఈనెల 27వ తేదిన (బుధవారం) రాత్రి తన ఇంటి ముందు ద్విచక్రవాహనం పార్కుచేసి పడుకోగా ఉదయం లేచి చూసే సరికి కనిపించలేదని శుక్రవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. కాగా శనివారం మండలంలోని మరియాపురం చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన గొల్లెన సురేష్ దొంగిలించిన బైక్తో పట్టుబడినట్లు పేర్కొన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ మొండి వైఖరి సరికాదు : స్వరూప

**నవతెలంగాణ-పెద్దవంగర**

అంగన్వాడీ ఉద్యోగుల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె 20వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో, చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం వెంటనే గ్రాట్యుటీని చెల్లించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్‌లను బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంజుల, ఝాన్సీ, రేణుక, అంబిక, మమత, యాదమ్మ, యాకలక్ష్మి, ఎల్లమ్మ, ఐలమ్మ, ఐలమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీల లెక్కింపు

**నవతెలంగాణ-నరసింహులపేట**

నర్సింహుల పేట మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు మహబూబాబాద్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకు రాలు నందనం కవిత పర్యవేక్షణలో శనివారం జరిగినది. ఈ లెక్కింపులో రూపాయలు 78,901/- ఆదాయం వచ్చినట్లు కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ బొల్లం రమేష్ బాబు,ధర్మకర్తలు కుదుమూరి వెంకటేశ్వర్లు తాడబోయిన వెంకన్న భూక్య వీరు మరియు మహబూబాద్ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి ట్రస్ట్ సభ్యులు కార్య నిర్వహణ అధికారి కే వేణుగోపాల్, అర్చకులు శ్రీనందనాచార్యులు, ఆరుట్ల రామాచార్యులు జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హై సేవా కార్యక్రమాల్లో శనివారం మున్సిపల్ కార్మికులకు నిర్వహించిన హెల్త్ క్యాంపు ప్రారంభించినట్లుమున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని పనితో పాటు ఆరోగ్యం పైనశ్రద్ధ వహించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నారాణి, వైస్ చైర్మన్ మెప్మా డీఎంసీ విజయ, డాక్టర్ మౌనిక, హెచ్ఈవో రామకృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి, రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి కృషి : సర్పంచ్ భాస్కర్

**నవతెలంగాణ-పెద్దవంగర**

మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఉచితంగా చేప పిల్లల సీడ్, సబ్సిడీపై వాహనాలు అందజేస్తుందని గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్ రావు అన్నారు. శనివారం గ్రామంలోని పెద్ద చెరువులో ప్రభుత్వం ఉచితంగా అందజేసిన చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులందరికీ లబ్ది చేకూర్చాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, వలలు, ఇతర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ అన్ని కులాలు, మతాలకు సముచితం స్థానం కల్పించడం హర్షణీయం అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు పసుల సోమయ్య, ఉపాధ్యక్షుడు సోమసాని సోమయ్య, కార్యదర్శి జిన్న య్యాకయ్య, మొగిలి సాయిలు, జిల్లా ఉపేందర్, పసుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## మోకాళ్ళపై దర్శనం చేసుకున్న అంగనవాడి ఉద్యోగులు

**నవతెలంగాణ-నరసింహులపేట**

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అంగన్వాడీ ఉద్యోగులు ఆయాలు సుమారు 60 మంది గుట్టపైకి మోకాళ్ళతో దర్శనం చేసుకున్నారు. అనంతరం అంగనవాడి ఉద్యోగుల మండల సంఘం అధ్యక్షురాలు సంపేట లలిత మాట్లాడుతూ శనివారం వరకు 20 రోజులు సమ్మె నిరసన కార్యక్రమాలు చేస్తున్న కూడా ఈ ప్రభుత్వం మాపై చిన్నచూపు చూస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పలు సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణి, టేకుల సరిత, సంధ్య, శోభ, విజయ, చంద్రకళ, మాధవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పదోన్నతులు అనివార్యం : టిపిటిఎఫ్

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకే పదోన్నతులు అని టెట్ అర్హత లేకుండానే ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యకర్తల సమావేశం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు ఎండి సైదులు అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ ముందు నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా వచ్చిన విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. మ్యూచువల్‌లో వచ్చిన ఉపాధ్యాయులను గుర్తించి ప్రమోషన్ లిస్ట్ నుంచి తొలగించాలి అన్నారు. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల సీనియార్టీ లిస్టుల తయారీలో పారదర్శకత పాటించాలి అన్నారు. పండితులు,పీఈటీలకు పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేయాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలలో పదోన్నతులు, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి పాఠశాలల పరిరక్షణకు దోహదపడాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ పండితులు పీఈటీల పదోన్నతులు చేపట్టాలని వారు అత్యంత నిరుత్సాహంతో ఉన్నారన్నారు. వారికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, కొలుపుల శ్రీనివాస్, మండల బాధ్యులు రాచకొండ ఉపేందర్, సజ్జనపు విద్యాసాగర్, జి. మంజు భార్గవి, జి. అనిత, ఎన్.సుధాకర్, ఎడెల్లి యాకయ్య, జి. వీరభద్రం, సుక్క ఉప్పలయ్య, మాలి శ్రీనివాస్, బి.సర్దార్ బి. లచ్చిరాం, డి.పద్మ వై.జయసుధ, విజయలక్ష్మి తోడేటి వెంకన్న పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు పెరుగుతున్న మద్దతు

**నవతెలంగాణ-దోర్నకల్/గార్ల**

మధ్యాహ్న భోజన కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా 2 వేల రూపాయల వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించిన సీఎం కేసిఆర్ తక్షణమే పెంచిన వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు దోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో చేపట్టిన నిరవధిక సమ్మెకు మున్సిపల్ కార్మికులు,అంగనవాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శనివారం మద్దతు తెలిపారు.కార్మికుల కు భీమా సౌకర్యం, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్యాస్‌కు సబ్సిడీ, కోడి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల పై వేధింపులు ఆపాలని, వారిని అక్రమంగా తొలగించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జి.సరోజ, బి.సంపూర్ణ, డి.స్నేహ, బిందు,కె.సంధ్య, పుష్పాలు, లచ్చయ్య, రాణి, వెంకన్న, కార్మికులు ధనలక్ష్మి, పద్మలక్ష్మి ,దేవిక,దుర్గా, మైబి,నాగమ్మ ఉపేంద్ర,పద్మ, సీతమ్మ,శ్రీ దేవి ఉన్నారు.

## ఇంటింటికీ హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర

**నవతెలంగాణ-గూడూరు**

పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్ర గూడూరు మండలంలో కొనసాగుతుంది. శనివారం నాయకపల్లీ. బాల్య నాయక్ తండా,తీగలవేణి తాళ్లపాటి తండా బంచరాయి తండా బొల్లపల్లి, గ్రామంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. ఇంటింటికి హుస్సేన్ నాయక్ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ పేదలకు పది లక్షల ఇండ్లు ఇస్తానన్న కేసిఆర్, లక్ష ఇండ్లు కూడా ఇవ్వలేదని,57 ఏళ్లకే పెన్షన్ ఇస్తానన్న కేసిఆర్ 60 ఏళ్లు దాటిన వారికి కూడా చాలా మందికి పెన్షన్ ఇవ్వకపోవడం ఆచార్యమన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో పేరుకే మంత్రులు కానీ పాలన మొత్తం కేసిఆర్ దే రాజ్యమని ఎద్దేవ చేశారు. 2018 ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇస్తానన్ననిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలోనే దళితులు, బీసీలు గుర్తుకు వస్తారా ప్రశ్నించారు. గల్లి గల్లికి మద్యం యువత పెడదారి పెడుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని సంక్షేమ పథకాలకు ఇచ్చే డబ్బు కన్నా మద్యం ద్వారా వసూలు చేస్తున్న డబ్బే ఎక్కువ ఉందన్నారు. ఈ సారి కేసిఆర్ చేతిలో మోసపోతే గోస పడతాం తప్పదని ప్రజలకు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వచ్చే ఎన్నికల్లో మానుకోటలో బీజేపీ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు.

## కొల్లాపురం ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన ఏఎంఓ

**నవతెలంగాణ-గూడూరు**

మండలంలోని కొల్లాపురం ఎంపీయుపిఎస్ పాఠశాలను మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతిలో భాగంగా బేస్ లైన్ టెస్ట్‌ల నిర్వహణ, పీరియడ్ల వారి బోధన జరగాలని సూక్ష్మ సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎస్సీఎస్ టెస్టులను విద్యార్థులకు నిర్వహించి పేపర్లను దిద్ది తిరిగి మరల విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు.

## ఘనంగా పోషణ వారోత్సవాల వేడుకలు

**నవతెలంగాణ-బయ్యారం**

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణ వారోత్సవాల సందర్భంగా పోషణ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ డెబోరా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు విజయ, లలిత, పద్మ, కమల, స్వప్న, ఉపేంద్ర, లలిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

**నవతెలంగాణ-పెద్దవంగర**

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామ చెరువులో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేపపిల్లలను ముదిరాజ్ నాయకులతో కలిసి వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మత్స్యకారుల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ వార్డు సభ్యులు రాపోలు సుదర్శన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులుగుజ్జ శ్రీధర్, ముదిరాజ్ నాయకులు పిట్టల వెంకన్న, పిట్టల రాములు, గుంటుక శ్రీనివాస్, గుంటుక యాకయ్య, గుంటుక వెంకన్న, గుంటుక అంజయ్య, నారబోయిన స్వరాజ్యం, పాక నరేష్, పాక నాగయ్య, పాక జగదీష్, పాక సంపత్, బీఆర్ఎస్ నాయకులు తోట చందర్, గొడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్‌పి వెంకటేశ్వర బాబు



**నవతెలంగాణ-నర్సింహులపేట**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తొర్రూర్ డిఎస్పి వెంకటేశ్వర బాబు సందర్శించి మొక్క నాటి, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల దృష్ట్యా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని, గంజాయి, నల్ల బెల్లం వాటిపై నిరంతరం దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సత్యనారాయణ, ఎస్ఐ గండ్రాతి సతీష్, పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మండలం, సోమవరపుకుంట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ధారావత్ వెంకన్న, కొట్టమ్మ, సమ్మన్న, బానోత్ వెంకన్న, ధరవత్ శ్యామ్ నాయక్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు, మరికొంత మంది స్థానిక సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఉద్యోగ భద్రత లేని అంగన్వాడి జాబ్

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్



**నవతెలంగాణ-నరసింహులపేట**

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ. 26 వేలు పెన్షన్, ఐఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ సంఘీభావం తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరాల నుండి వెట్టిచాకిరి చేస్తున్నామని ప్రభుత్వం చెప్పిన ప్రతి సర్వేలు ఓటర్ లిస్ట్, సీజనల్ వ్యాధులు, కంటి వెలుగు, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇళ్లిళ్లు తిరిగి సర్వే చేశామని తెలిపారు. పనికి తగ్గ వేతనం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మండల వ్యాప్తంగా 60అంగన్వాడి 10 మినీ అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి. మండలంలోని అంగన్వాడి కేంద్రాలు సొంత భవనాలు 2 అద్దె భవనాలు ఎనిమిది ప్రభుత్వమే రికార్డులను సరపర చేయాలని, (ఎన్ఎస్టీఎస్) న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం, పోషణ్‌ట్రాకర్స్, బీఎల్వో యాప్‌లను రద్దు చేయాలని, అనవసరమైన పని ఒత్తిడితో అనారోగ్య పాలవుతున్నాఅని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు కవిత, శోభ, సంధ్య, రోజా, మాధవి, లలిత, శ్రావణి, చంద్రకళ, విమల, టేకుల సరిత, సరోజన, ఆయాలు కమల, చంద్రమ్మ లీల, బద్రి, బుజ్జి పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి : డీఎంహెచ్‌వో

**నవతెలంగాణ-మహబూబాబాద్**

అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిఎం అండ్ హెచ్ఓ జిల్లాలోని పీహెచ్సీ వైద్యాధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని ఐఎంఏ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష్ అధ్యక్షతన అసంక్రమిత వ్యాధులపై పల్లె దవఖాన వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్ క్యాన్సర్ డయాబెటిస్‌లతో అప్రమత్తంగా ఉండాలని, దీర్ఘకాలిక వ్యాధులకు ఇంటి వద్ద వైద్యం అందించాలని, ప్రతి ఆరోగ్య సేవను ఆయుష్మాన్ భారత్ కోటలో అప్డేట్ చేయాలని పేర్కొనడం జరిగింది. డిఐఓ డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ దయనందిన జీవితంలో ప్రజలు శారీరక శ్రమ చేయకపోవడంతో పాటు మానసిక రుగ్మతలకు గురి అవుతూ షుగర్, బీపీ, క్యాన్సర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని. అదేవిధంగా పిపిటి ద్వారా డాక్టర్ సురేష్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కార్డియోవాస్కులర్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజల జీవనశైలి ఆహారపు అలవాట్లు మానసిక ఒత్తిడికి తగిన శారీరక శ్రమ లేకపోవడం అని, షుగర్ బీపీ హైపోటెన్షన్ వ్యాధులు పెరుగుతున్నాయని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధి నిర్ధారణ చికిత్సతో పాటు, ఫాలో అప్ చేయాలని, ఉచితంగా మందులు వ్యాధి నిర్ధారణలు చేయించాలని, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్ డిఐఓ, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మానస, శ్రీనివాస్, ఎన్సీడీ ప్రతినిధి కె.వి రాజు, డి గీత, హెల్త్ ఎడ్యుకేటర్, రాజ్ కుమార్ డీడియం, రుక్కుద్దీన్ డిపిఎం. పల్లె దవఖాన వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్‌కు గౌరవ డాక్టరేట్

**నవతెలంగాణ-మరిపెడ**

మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కె శ్రీనివాసుకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణా విధానములో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ, యూఎస్ వారి డాక్టరేట్‌ను పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రేమలత తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రీనివాసును కళాశాలలో సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన పరిధిలోని పనిని నిజాయితీగా, నిరంతరంగా చేసుకుంటూ పోతే ఇలాంటి అవార్డులు వరిస్తాయని, మనం చేసిన పనికి గుర్తింపు పొందడం సంతృప్తినిస్తుందని తెలిపారు. ఈ అవార్డును ప్రోత్సాహకంగా తీసుకుని మరింత బాధ్యతగా పనిచేయాలని శ్రీనివాసుకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు డాక్టర్ ఎ కవిత, ఎజె.రామారావు, టి.వెంకన్న, జి.లక్ష్మణ్, యం.నాగలక్ష్మి, యం.వీరన్న, టి.కేదారి, జి.వెంకట్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది యస్‌కె.యాకూబ్, యం.రమ, జె కొమురయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నిరంగాలలో అభివృద్ధి పరచడం కోసమే నీతి ఆయోగ్ : కలెక్టర్ శశాంక

**నవతెలంగాణ-మహబూబాబాద్**

దేశంలోని అభివృద్ధికి నోచుకోలేని వెనకబడిన ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ద్వారా చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే జిల్లాలోని గంగారం మండలం ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఢిల్లీ నుండి ప్రధాన మంత్రి నీతి ఆయోగ్ క్రింద దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిస్థితులను ఆయా రాష్ట్రాల ప్రతినిధులతో అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ ద్వారా ఏ విధంగా అభివృద్ధి చేపట్ట వచ్చునో వివరించారు.అనంతరం అధికారులతో జిల్లాలోని గంగారం మండలంలో పలు అభివృద్ధి పథకాల పని తీరును ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కార్యకలాపాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య,వైద్య రంగాల పై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్,రవాణా కమ్యూనికేషన్ రంగాల మెరుగుదలకు కావల్సిన సౌకర్యాలు రహదారుల నిర్మాణం, మార్కెటింగ్ సౌకర్యాలు, ఉపాధి కల్పనకు యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణా తరగతులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్‌డిఓ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది : సాంబయ్య

**నవతెలంగాణ-మహబూబాబాద్**

సంచార జాతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ఎరుకల సంఘం జాతీయ చైర్మన్ రాయపురం సాంబయ్య అన్నారు ఎరుకల కులాన్ని ఎస్టిలో కలిపిన రోజు సందర్భంగా మహబూబాబాద్‌లో అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ టికెట్ ఆశావహులు రయపూరం సాంబయ్య మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే ఎరుకల కులానికి ఎస్టి హెూదా కలిగిందని ఒక ఎరుకల కులమే కాదు లంబాడి సామాజిక వర్గం, కావచ్చు నక్కలు సామాజిక వర్గం, కావచ్చు యానాది సామాజిక వర్గం కావచ్చు, అనేక కులాలు పైకి తీసుకొచ్చిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి ఉందని కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అనేక కులాలు అభివృద్ధి చెందాయని, నేను కూడా అతి సాధారణ వ్యక్తికి చెందిన నేను మహబూబాబాద్, నియోజకవర్గం నుంచి మహబూబాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశ వహులుగా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉందని, ఈ రాష్ట్రంలో మొత్తం 12 ఎస్‌టి నియోజకవర్గాలు ఉన్నాయని ఎక్కడ నుంచి అయినా కూడా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తప్పకుండా నన్ను గుర్తించి నాకు కూడా టికెట్ కాంగ్రెస్ పార్టీ టికెట్, ఇస్తదని, ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు, రాంబాబు, పాపయ్య, ఉండ్రతి, మల్లయ్య, శైలజ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### కుమ్మరికుంట నాగన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు



**నవతెలంగాణ-మహబూబాబాద్**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మె శనివారం మూడో రోజుకు చేరింది. మూడో రోజు నిరవధిక సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న ప్రారంభించి మాట్లాడుతూ సీఐటీయూ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జీవో ఎంఎస్ నెంబర్ 8 విడుదల చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2022 మార్చ్ 15న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న జీతంపై అదనంగా 2000 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారని అన్నారు. ప్రకటించి 19 నెలలవుతున్న కార్మికులకు పెంచిన జీతం ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. పెండింగ్ బిల్లులు నెలల తరబడి రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసిన పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. కొత్త మెనూ ప్రకారం మిక్స్ వెజిటేబుల్ కర్రీ వెజిటేబుల్ బిర్యాని వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెనూ ప్రకారం పెట్టడం సాధ్యం కాదని అన్నారు. పాత మెను ప్రకారం కొనసాగించాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పెంచిన 2000 రూపాయలు 19 నెలల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, రాధిక, రాణి,మమత,లలిత,అరుణ, సుగుణమ్మ, పద్మ రమ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జర్నలిస్టుల అభినందన సభ

### ప్రశ్నించే తత్వానికి ప్రతీక మానుకోట

### టియుడబ్ల్యుజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ




**నవతెలంగాణ-మరిపెడ**

నైజాం పాలకుల అక్రమాలు, నిరంకుశత్వాన్ని ఎదిరించేందుకు ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించిన కవి దాశరధి, పత్రికా రచయిత షోయబుల్లా ఖాన్ మానుకోట ప్రాంత వాసులు కావడం, వారి అడుగుజాడల్లోనే ఈ ప్రాంత జర్నలిస్టులు ప్రశ్నించే తత్వాన్ని పునికి పుచ్చుకొని వారికి ప్రతీకగా నిలుస్తున్నారని టియుడబ్ల్యుజే (ఐజేయు) ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ కేంద్రంలో శనివారం మరిపెడ టియుడబ్ల్యుజే (ఐజేయు) కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విరాహత్ అలీ మాట్లాడుతూ ప్రజా చైతన్య స్ఫూర్తిదాతలైన దాశరధి, షోయబుల్లా ఖాన్ పుట్టిన మట్టి వాసనతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మానుకోట ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. టియుడబ్ల్యుజే (ఐజేయు) జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం 65 ఏళ్లుగా పోరాడుతూనే, మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తోందని చెప్పారు. మీడియాలో కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో స్వేచ్ఛగా జర్నలిస్టులు చివరకు ఎడిటర్ల కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. యాజమాన్యం చేప్పిన విధంగానే వార్తలు రాయాల్సి వస్తోందని, ఎడిటోరియల్‌కు బదులుగా ప్రొప్రోయిటల్‌గా మారిపోయాయన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా పేరుతో అధికంగా మీడియాలో పెడదోరణి పెరిగిపోయిందని, న్యూసెన్స్ మీడియాగా మారిందని, జర్నలిజం పవిత్రతను కాపాడేందుకు చర్చ జరగాలన్నారు. పెడ దోరణికి వ్యతిరేకంగా జర్నలిస్టులు సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర వహించిన జర్నలిస్టుల సంక్షేమానికి, జర్నలిస్టుల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం ఆశించిన రీతిలో చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరిని బిపిఎల్ గా గుర్తించి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్యను అందించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ విజ్ఞప్తి చేశారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మండల స్థాయి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీయూడబ్ల్యూజే నన్నారు. వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నందుకు, సామాజిక స్పృహ, న్యాయ సంబంధమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టులకు తగిన గుర్తింపు లేదని, కనీసం రాష్ట్ర సచివాలయంలోకి వెళ్లేందుకు కూడా జర్నలిస్టులకు అనుమతి లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు హక్కుల కల్పన నామ మాత్రంగా మారిందని, జర్నలిస్టుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. సంఘటితంగా ముందుకు సాగుతూ జర్నలిజాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్టులకు గృహలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఇంటి స్థలం కేటాయింపుకు కృషి చేస్తామని చెప్పారు. మరిపెడ మున్సిపాలిటీలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించడంలో జర్నలిస్టులను ప్రజలు దేవుళ్ల కంటే ఎక్కువగా నమ్ముతారని చెప్పారు. సమాజ మార్పు కోసం జర్నలిస్టులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, వృత్తి నైపుణ్యం ఎందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టు బంధు పథకం అమలు చేయాలని, ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించి భవనాన్ని నిర్మించాలని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా హర్షధ్వానాలతో ప్రతినిధులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ అధినేత నానావత్ భూపాల్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండి సంపత్ కుమార్, గుంటి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఇటీవల దివంగతులైన జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు మరణించగా వారి ఆత్మ శాంతికి మౌనం పాటించారు. జిల్లా కార్యదర్శి వర్గం, మరిపెడ మండల కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల పై కఠిన చర్యలు తీసుకోవాలి

### హైకోర్టు జడ్జి జస్టిస్ ఎంజి ప్రియదర్శిని



**నవతెలంగాణ-మహబూబాబాద్**

బాల్య వివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.శనివారం జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని జిల్లా పర్యటన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతోనూ జిల్లా యంత్రాంగం తోను సమావేశాలను నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న పలు కార్యక్రమాల కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. విద్య వైద్య నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ శశాంక వివరించారు. విద్యాశాఖకు ప్రభుత్వం పటిష్టతనిచ్చిందన్నారు .13వేల మంది విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా 80 శాతం మందికి ప్రభుత్వం ఉచిత భోజనంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతులకు షెడ్యూలు కులాలకు షెడ్యూలుతెగలకు మైనారిటీకి చెందిన విద్యార్థిని విద్యార్థులకు గురుకులంలు ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. వందలో 20 శాతం ఇతర విద్యార్థులు కాగా మిగిలిన80 శాతం విద్యార్థులలో 30 శాతం మంది విద్యార్థులకు రెసిడెన్షియల్ కళాశాలలోనీ వసతి గృహాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యనభ్యసిస్తున్నట్లు వివరించారు.పదవ తరగతి ఫలితాలు కూడా 83 శాతంతో ఉందని వందకు వందశాతం ఫలితాలను సాధించేందుకుగాను పాఠశాల వారీగా సమీక్షిస్తున్నామన్నారు.వైద్యశాఖ నిర్వహణ తీరును వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య శాఖలో పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో 20 మంది డాక్టర్లు ఉండే ఈ ప్రాంతం 80 మంది డాక్టర్లు రావడం జరిగిందన్నారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 350 పడకలు ఉండగా మెడికల్ కళాశాలలో 150 పడకలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియ చెప్పారు. అంతేగాక నర్సింగ్ కళాశాల కూడా 60 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని వైద్య తరగతులు మొదటి సంవత్సరం పూర్తిగా నర్సింగ్ కూడా మొదటి సంవత్సరం పూర్తి అయినట్లు తెలిపారు. జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా 173 సబ్ సెంటర్లు 139 పల్లె దవఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని సబ్ సెంటర్లలో డాక్టర్లు ఉండే పరిస్థితి నేడు మహబూబాబాద్‌కు వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో యాదవులు ఎక్కువగా నివసిస్తున్న న్నందున పశు వైద్యశాలల సేవలను కూడా విస్తరింప చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి ఒక ఎకరం భూమి రెండు పాడి పశువులు అన్న సామెతగా ఈ ప్రాంతంలో వ్యవసాయదారులు ఎక్కువగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా గొర్రెల పంపిణీ కూడా చేపట్టిందన్నారు.కుక్కలకు ఆపరేషన్లను వరంగల్లో నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఏబిసి సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ బీసీ సెంటర్ ఆవశ్యకతను గుర్తించి తొర్రూర్‌లో కూడా నిర్మించామని, మరిపెడలో కూడా నిర్మాణం జరుగుతున్నదని తెలియజేశారు. బాల్యవివాహాల నియంత్రణ విధానాలపై బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగ వాణితో సమీక్షిస్తూ 25 నుండి 30 వరకు కేసులు ఉన్నాయని దృష్టికి రావడంతో ఇకపై పోలీస్ శాఖ సహకారంతో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్సో కేసుల పై అవగాహన కార్యక్రమాలను కళాశాలలో విస్తృతంగా చేపట్టాలన్నారు మహిళల రక్షణకు సఖి సెంటర్స్ షీ టీమ్స్ కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.సమాజ రుగ్మతలను రూపుమాపేందుకు గుడుంబా పై ఉక్కు పాదం మోపామని ఎక్సైజ్, పోలీసు శాఖలతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం హై కోర్ట్ జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కోర్టును సందర్శించడం సంతోషంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తను పోర్ట్ పోలియో జడ్జిగా ఈ జిల్లాకు నియమింపబడినప్పటి నుండి జిల్లాను సందర్శించి ఇక్కడి న్యాయవాదులతో మాట్లాడాలని అనుకున్నానని, అది ఇప్పటికి కుదిరిందని, ఈ సందర్భంగా ఈ జిల్లా కోర్టులోని అన్ని విభాగాలను పరిశీలించి కోర్టులో జరుగుతున్న జరుగుతున్నటువంటి పనుల పట్ల, జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ తీసుకుంటున్న శ్రద్ధ పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో న్యాయవాదులు తమ జిల్లాకు అడిషనల్ జిల్లా కోర్టు మరియు ఎస్సీ ఎస్టీ కోర్టు కావాలని, తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద అత్యధిక ఎస్టి జనాభా కలిగిన జిల్లాకు ఎస్టి కోర్టు కావాలనీ కోరినందున కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా జడ్జి శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కోర్టుకున్న సమస్యల పట్ల జస్టిస్ మేడం సానుకూలంగా స్పందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జీలు మౌనిక, తిరుపతి , మట్ట సరిత, జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా పోలీసు అధికారి చంద్ర మోహన్, ఆర్డిఓ అలివేలు విద్యాశాఖ అధికారి రామారావు, వైద్య శాఖ అధికారి అంబరీష, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పరికిపండ్ల అశోక్, న్యాయవాదుల సంఘము అధ్యక్షుడు వెంకటస్వామి, కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, జీపీ. వెంకటయ్య, ఏజీపీ ఆనంద్, పీపీలు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తథ్యం

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్



**నవతెలంగాణ-బయ్యారం**

రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తథ్యమని, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ ఎస్టీ లంబాడీలకే ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీర శంకర్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు కాంగ్రెస్ బరిలో 32 మంది అభ్యర్థులు ఉన్నారని, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు టికెట్ రావాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ నియమ, నిబంధనలను అనుసరించి టికెట్ కేటాయించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎస్టీ లంబాడీల సీట్ల కేటాయింపు పై ఛలో గాంధీ భవన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో బయ్యారం స్టీల్‌ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ, మెడికల్ కళాశాలలు, పెద్ద చెరువు అభివృద్ధి, సీతారామ ప్రాజెక్టు, రోడ్ల మరమ్మతులు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ 85 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కచ్చితంగా అమలు అవుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో నాయకులు దామోదర్, నాగేందర్, శంకర్, మండల ప్రచార కార్యదర్శి, ఎంపీటీసీ బానోత్ మోహన్ జీ, మహిళా జిల్లా నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాల సారధి కేవీపీఎస్

### కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి



**నవతెలంగాణ-మహబూబాబాద్**

సామాజిక ఉద్యమాల రథ సారధి కెవిపిఎస్ అని, అంబేద్కర్ రెండున కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాలు జయప్రదం చేయండని, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి కోరారు. శనివారం మహబూబాబాద్ పట్టణ కమిటీ సమావేశం చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎనుమల్ల కిరణ్ కుమార్ డి.రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాలలో దళితుల మీద దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్న సందర్భంలో 1998 అక్టోబర్ రెండో తారీఖున రాష్ట్రంలో ఏర్పాటై అనేక కుల వివక్షతలకు అంటరానితనానికి దళితుల మీద దాడులు దౌర్జన్యాలకు పేదల ఇండ్ల స్థలాలకై అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి 25 సంవత్సరాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలని అక్టోబర్ రెండు నుండి తొమ్మిదో తారీఖు వరకు గ్రామ గ్రామాన కార్యకర్తలు జండా ఆవిష్కరణలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కేవీపీఎస్ ఆవిర్భావనాటి నుంచి అనేక విజయాలు సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మందుల మహేందర్, అల్వాల ఆనంద్, నూనె శ్రీనివాస్, మచ్చ వెంకన్న, సూర్జపు ముత్తయ్య, నాగార్జున, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలి : ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**నవతెలంగాణ-తొర్రూరు**

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే అయ్యప్ప రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియామకం అయిన బసనబోయిన మహేష్‌కు శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆమె నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలో అయినా యువకుల పాత్ర చాలా కీలకమన్నారు. విద్యార్థులు, యువకుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న ఈ తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయి తేజ, నాయకులు సాయి చరణ్, రాజేష్ యాదవ్, ఆదిత్య మని, వీరన్న యాకేందర్, రమేష్, హరికృష్ణ, అజయ్, లింగన్న, శేఖర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న మెగా రక్తదాన శిబిరం

**నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్**

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా తొరూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ కుందూరి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిమందికి సహాయం చేసే రక్తదానం మనకు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుదని, రక్త దానం చేయటం వల్ల మనకు కూడా ప్రయోజనం కలుగుతుందని, రక్తదాన శిబిరంలో యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు,వర్తక సంఘ సభ్యులు, అన్ని కుల సంఘాల సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు సభ్యులు, పాల్గొని రక్త దానం చేసి జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబా బాద్ డిసి మెంబరు తమ్మెరవిశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు రేగురి వెంకన్న ,డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్,తుమ్మేటి వెంకటరెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జి.విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వంటా వార్పుతో అంగన్‌వాడీల నిరసన



**నవతెలంగాణ-గార్ల**

అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం సమ్మెను తాత్సారం చేస్తుందని అంగనవాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు జి.సరోజ,సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్‌లు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 20 రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్లో అంగన్వాడీ కార్యకర్తలు వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు వారాలపాటు మహిళలు, అయాలైన అంగనవాడీ కార్యకర్తలు హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.

### సమ్మెలో సొమ్మసిల్లి పడిపోయిన కార్యకర్త

గత ఇరవై రోజులపాటు తమ సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తున్న అజ్మీర శ్రీ లక్ష్మి అనే అంగనవాడీ కార్యకర్త సొమ్మసిల్లి పడి పోగా వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. సమ్మెలో అస్వస్థతకు గురైై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అంగనవాడీ కార్యకర్తను జిల్లా, మండల యూనియన్ నాయకులు పరామర్శించి మనోధైర్యం అందించారు. సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.అంగన్‌వాడీ కార్యకర్త ను పరామర్శించిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, యూనియన్ జిల్లా, మండల నాయకురాలు బి.సంపూర్ణ, డి.స్నేహ బిందు, నిలాదేవి,టి.పద్మ, వి.సుజాత, బి.కృష్ణ కుమారి తదితరులు ఉన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే

**నవతెలంగాణ-కొత్తగూడ**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క కార్యకర్తలకు సూచించారు. శనివారం మండలకేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై కక్ష్య సాధింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాలకు సీడీఎఫ్ నిధులు విడుదల చేస్తూ ములుగు నియోజకవర్గానికి మాత్రం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్డుపడుతోందని మండిపడ్డారు. తన హక్కుల కోసం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని వివరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. అనంతరం రేణ్యతండా, చంద్రు తండాల నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, ఎంపీపీ బానోతు విజయ,జడ్పీటీసీ పులుసం పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిళి, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,నాయకులు కర్ర జనార్ధన్ రెడ్డి, ఉల్లేంగుల రమేష్, విరనేని వెంకటేశ్వర్లు, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేతకాని కులస్తులందరికీ దళిత బంధు ఇవ్వాలి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



నేతకాని కులస్తులందరికీ దళిత బంధు ఇచ్చి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని నేతకాని కుల మండల అధ్యక్షులు గాంధర్ల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో నేతకాని కులస్తుల సంఘం సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరై మాట్లాడారు. మండలం లో ఎన్నో యేండ్ల నుండి నివసిస్తున్న "నేతకానీ " కులస్తులందరికి దళితబందు పథకాన్ని వర్తింప చేయాలని, నేతకానీలు లక్ష్మీపూర్, పస్రా, రాఘవపట్నం లో 150 కుటుంబాల వారు యేండ్ల తరబడి కూలీ పనులు చేసుకొంటూ పేదరికంతో అరకొర దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు అటువంటి వారికీ మొక్కుబడీగా 5 మందికి దళితబందు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో నివసిస్తున్న నేతకానీ కులస్తులకు అందరికి దళితబందు ను మంజూరు చేయాలనీ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం దోహదపడాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రామపెద్దలు జాడి హన్మయ్య, జీడీ దామోదర్ నేతకానీ కులస్తులు పాల్గొన్నారు.

## హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**నవతెలంగాణ-మంగపేట**



రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మండలంలోని శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ కార్యాలయ అధికారి ఎం.అనిల్ కుమార్ పర్యవేక్షణలో లెక్కించారు. 2023 మే నెల 19 వ తేదీ నుండి 2023 సెప్టెంబర్ 29 వ తేదీ వరకు సందర్శకులు, యాత్రికులు సమర్పించిన కానుకల హుండీలను లెక్కించగా మొత్తం 7,33,519 రూపాయల ఆదాయం వచ్చినట్లు అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహనాధికారి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ ముకుందం, కమిటీ సభ్యులు రాజేష్, నర్సింగరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే గండ్ర

**నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి**



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఇస్సిపేట,పాత ఇస్సిపేట, చింతలపల్లి, మొగుళ్ళ పల్లి, వేములపల్లి, గుడిపహాడ్, ఎల్లారెడ్డి పల్లె, రంగాపురం గ్రామాల్లో సిసి రోడ్డు,వివిధ కులాల కమ్యూనిట్ హాల్, నూతన గ్రామ గ్రామ పంచాయతీ భవనాలు,రైతు వేదిక, బిటి రోడ్డు,బ్రిడ్జి,అదనపు తరగతులను సుమారు 11 కోట్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రంగాపురం గ్రామంలో సర్పంచ్ బలుగూరి తిరుపతి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతు వేదికలు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. రైతులను సంఘటితం చేయడానికి రైతు వేదికలు నిర్మించడం జరిగిందన్నారు. పట్టణాలకు అతీతంగా గ్రామాలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని కొనియాడారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసిన నాయకులను ఆదరించాలని కోరారు. అనంతరం రంగాపురం గ్రామానికి చెందిన సూర రాజయ్య, శ్రీరాం శ్రీనివాస్ ఇటీవల మరణించగ వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరమార్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటిసి సదయ్య, చిట్యాల ఏ ఎం సి చైర్మన్ కొడారి రమేష్,పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, ఎంపిటీల ఫోరం మండల అధ్యక్షులు సుధాకర్, సర్పంచ్ లు కొడారి సునీత, ధర్మారావు, సరళ శ్రీనివాస్, సమ్మక్క మహిపాల్,మాధవి శ్యాంసుందర్ రెడ్డి, స్వరూప పర్వతాలు, రాజేందర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటీలు, కార్యకర్తలు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రలో పుట్టకు బ్రహ్మారథం

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**



మం థని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు చేపట్టిన ప్రజా ఆశీర్వాద (పాద)యాత్ర ఆరవ రోజుకు చేరుకుంది. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి లో ఆరవ .రోజు శుక్రవారం ప్రజా ఆశీర్వాద పాదయాత్ర అంబటిపల్లి నుండి మొదలై సూరారం, బెగుళూరు, ఎలికేశ్వరం, బొమ్మాపూర్,మహాదేవపూర్, ఎడపల్లి, కుదురుపల్లి,మెట్ పల్లి,బీరసాగర్,కాళేశ్వరం వరకు కొనసాగింది. ఈ యాత్రకు మంచి స్పందన లభించింది. అనంతరం గ్రామాల్లో తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో ప్రజలు ఆశీర్వ దించి గెలిపించాలని ఈ ప్రజా ఆశీర్వాద(పాద)యాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే కార్యక్రమాన్ని చేపట్టారు పుట్టా మధు. మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి లబ్ధి చేకూర్చిందన్నారు. మంథని నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈకార్య క్రమంలో మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివా సరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్,మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, ఎంపీటీసీ బీసుల జయశ్రీ, సూరారం సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి, బెగుళూరు ఎంపీటీసీ చల్ల పద్మ ఓదెలు యాదవ్, బొమ్మ పూర్ సర్పంచి ఓడేటి పద్మ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్ప లత లక్ష్మారెడ్డి, మహాదేవపూర్ సర్పంచి శ్రీపతి బాపు, కాలేశ్వరం సర్పంచి వసంత మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ఉత్పత్తి తగ్గిపోయింది




**ఇన్‌ఛార్జ్ జిఎం బండి వెంకటయ్య**

**నవతెలంగాణ-కోల్ బెల్ట్**

సెప్టెంబర్ నెలలో తరచుగా కురుస్తున్న వర్షాల కారణంగా, ఓసీలలో నిలుస్తున్న నీరు, భూగర్భగనులలో స్టవింగ్ పిటపి కొరత కారణంగా ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని ఇన్చార్జ్ జియం బండి వెంకటయ్య వెల్లడించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఉత్పత్తి, ఉత్పాదకతపై జరిగిన నెలవారి సమీక్షలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో వర్షం, గైర్హాజరు శాతం, పిటపి కొరత మూలంగా యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యంలో 49 శాతం బొగ్గు ఉత్పత్తి, 48 శాతం రవాణా మాత్రమే సాధించగలిగామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెల నుండి సెప్టెంబర్ వరకు లక్ష్యంలో 63శాతం ప్రోగ్రెసివ్ ఉత్పత్తి సాధించామన్నారు. కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు పొందిన యువత విధులకు అధికంగా గైర్హాజరవ్వడం మూలంగా ఉత్పత్తి వెనుక పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు నెలలో 26శాతం గైర్హాజర్ శాతం కాగా, సెప్టెంబర్ నెలలో 30 శాతానికి పెరిగిందని విచారం వ్యక్తం చేశారు. అక్టోబర్ నెల కోసం యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యం 4,45,000 టన్నులు కాగా రోజువారి లక్ష్యం 14,355 టన్నులుగా తెలిపారు. భూపాలపల్లి ఏరియా 154.16 నష్టాలలో నడుస్తున్నదని, గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆగస్టు వరకు సుమారు 110 కోట్ల నష్టాన్ని పూడ్చుకోగలిగామని వివరాలు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం అంతంవరకు నష్టరహిత ఏరియాగా నిలబెట్టే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్టోబర్ నెలలో ఓసి 3 ఉత్పత్తి పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నందున ఏరియా ఉత్పత్తి ఆశాజనకంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏజీఎం ఎస్.జోతి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, డివై పిఎం శ్యాం ప్రసాద్, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనాలను చట్ట ప్రకారం నిర్వహించాలి

**నవతెలంగాణ-భూపాలపల్లి**



జిల్లాలోని బాలసదనాలను చట్ట ప్రకారం నిర్వహించాలని బాలల సంక్షేమ సమితి సభ్యులు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం భూపాలపల్లిలోని హెచ్ఎంఆర్డీఎస్, ఘనపురం మండలంలోని గాంధీనగర్ లో గల హెూమ్ ఆఫ్ లవ్ బాయ్స్ హెూమ్ లను జిల్లా స్థాయి కమిటీతో కలిసి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సంబంధిత రికార్డులను, బాలలకు కల్పించిన వసతులను వారికి అందించబడుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ సభ్యులు మాట్లాడుతూ బాలసదనాలను 'బాలల న్యాయ చట్టం 2015' ప్రకారం జిల్లా స్థాయి తనిఖీ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేసి తదుపరి నివేదికను కమిషనర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం, శీతాకాలాల్లో పిల్లలకు విష జ్వరాలు, దగ్గు, జలుబు, ఎలర్జీ, అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, వాటి బారి నుండి పిల్లలను రక్షించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గహంలోని గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆశ్రమ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, బాలల పరిరక్షణ అధికారి జి.రాజ కొమురయ్య, ఘనపూర్, భూపాలపల్లి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ గౌతమ్, డాక్టర్ రోషిణి,డీసీపీయూ కౌన్సెలర్ యం. శైలజ, సోషల్ వర్కర్ లింగరావు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, ఆశ్రమ నిర్వాహకులు రాజయ్య, సిస్టర్ అన్నా జాన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల్లో అర్హులను ఎలా ఎంపిక చేశారు..?

**కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవ్‌పూర్/మహాముత్తారం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, మల్హర్ రావు, పలిమెల మండలములోని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన దళిత బంధు, గహలక్ష్మి, బీసీ బంధు, మైనార్టీ బంధు పథకాలలో అర్హులను అధికారులు ఏ విధంగా గుర్తించడం జరిగిందో, పూర్తి వివరాలు తెలుపుతూ, జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు భూపాలపల్లి కలెక్టర్ భవేస్ మిశ్రాకు వినతిపత్రం ద్వారా శనివారం కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు మంథని నియోజకవర్గంలోని కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, మల్హర్ రావు, పలిమెల మండలాల్లోని ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు, గహలక్ష్మి, మైనార్టీ బంధు ప్రభుత్వ పథ కాలలో అర్హులను అధికారులు గుర్తించి మండల అభివృద్ధి అధికారుల ద్వారా లబ్దిదారులను విచారణ చేసి తుది, జాబితా ప్రకారం జిల్లా అధికారులు అర్హులను గుర్తించి వారికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నందున, ఈ లబ్దిదారుల జాబితాలో అనర్హులైన వారిని కూడా ఈ గుర్తించినట్లుగా తన దష్టికి వచ్చినందున ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బందు, బీసీ బందు, గహలక్ష్మి, మైనార్టీ బందు ప్రభుత్వ పథకాలలో ఏ విధంగా అధికారులు గుర్తించడం జరిగిందో పూర్తి సమాచారం తెలుపుతూ జిల్లా అధికారులతో వెంటనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయా లని కలెక్టర్ కోరడం జరిగిందన్నారు.

# దళిత బంధు ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి



**అడిషనల్ కలెక్టర్ వెంకన్న**

**నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ**

ములుగు జిల్లా వ్యాప్తంగా దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు వెంకన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల వారిగా మంజూరైన లబ్ధిదారుల వివరాలు సర్వే చేస్తున్న క్రమంలో శనివారం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల ఆరో వార్డులో స్థానిక గ్రామపంచాయతీ అధికారులు దళిత బందు అర్హులైన లబ్ధిదారుల వివరాలు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తుండడంతో అకస్మాత్తుగా ములుగు అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు సర్వే నిర్వహణ తీరు పూర్తి వివరాలు సేకరించారు. అధికారులకు పలు సూచనలు సలహాలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి. జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్. గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి. బిల్ కలెక్టర్లు సర్వ వెంకన్న. లక్ష్మణ్. సిబ్బంది రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ఐడబ్ల్యు పోరాట ఫలితంగా మహిళా రిజర్వేషన్

**నవతెలంగాణ-భూపాలపల్లి**

ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ సుదీర్ఘ పోరాటాల ఫలితమే మహిళ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగిందని భారత జాతీయ మహిళా సమస్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక కొమురయ్య భవన్లో భారత జాతీయ మహిళ సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా 3వ మహాసభలు జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నేదునూరి జ్యోతి జెండాను ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి. రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో నేదునూరి జ్యోతి మాట్లాడుతూ.. దేశంలో మహిళలను ఒక ఓటు బ్యాంకు రాజకీయంగానే ఈ ప్రభుత్వాలు చూస్తున్నాయని అన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన అది ఇప్పట్లో అమలు చేయకపోవడం దురదృష్టకరమని మహిళా బిల్లుపై బిజెపి ప్రభుత్వం వివక్షత చూపుతుందని అన్నారు. మహిళా హక్కులపై ఇప్పటికె భారత జాతీయ మహిళా సమాఖ్య అనేక పోరాటాలు నిర్వహిస్తుందని రాబోయే రోజుల్లో మహిళలంతా సమరశీల పోరాటాలకు సిద్ధపడాలని జ్యోతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్,పొంగంటి లావణ్య, పుప్పాల వనిత, పెద్దమముల సంధ్య,నాగచెందన, జ్యోతి, గడ్డం స్వరూప, రక్షిత, సరిత, శ్రీదేవి, బొమ్మ కవిత, స్వప్న రజిత, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో సీతక్క భారీ మెజార్టీతో గెలవాలి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ములుగు ఎమ్మెల్యే సీతక్క వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి కాంగ్రెస్ గవర్నమెంట్ లో కీలక మంత్రి పదవి చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ అన్నారు. శనివారం మండలంలోని పస్రార గ్రామంలో ఏర్పాటు చేసిన తొలి మీడియా సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ తిరుగులేని మెజారిటీతో సీతక్క మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గవర్నమెంట్ ఫామ్ చేయాలని కీలక మంత్రి పదవీ చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలని మేడారం సమ్మక్క సారలమ్మలను కోరుకున్నట్లు తెలిపారు. . ఇందుకుగాను మేడారంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి -అనిల్ యాదవ్, చల్వాయి గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ పూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని మేడారం లోనే ఏర్పాటు చేయాలి

**దళిత, ఆదివాసి, బహుజన సంఘాల డిమాండ్**

**నవతెలంగాణ-తాడ్వాయి**



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కేంద్రీయ విశ్వవిద్యాలయం(సెంట్రల్ యూనివర్సిటీ) ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా జరుపుకునే మేడారంలో నే ఏర్పాటు చేయాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధానక నర్సింగరావు, తుడుందెబ్బ జిల్లా నేత, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి కొర్నిబెల్లి గణేష్ లు డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆక్ట్ 57 ప్రకారం ములుగు లో గట్టమ్మ దగ్గర 300 ఎకరాలలో యూనివర్సిటీ ప్రతిపాదన అనేది సరైనది కాదని, ఆ స్థలం సరిపోదు అని తెలిపారు. మేడారం ప్రాంగణంలో సువిశాలమైన ప్రదేశం(భూమి) ఉన్నదని, దీనిలో సెంట్రల్ యూనివర్సిటీని నిర్మించుకుందామని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మేడారంలో చింత కుంట చెరువు దగ్గర 600 ఎకరాల రెవెన్యూ భూమి ఉంది అని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలకు ఆదివాసీల అస్తిత్వానికి కేంద్రం అయిన మేడారం ప్రాంతం లో సెంట్రల్ యూనివర్సిటీ నిర్మిస్తే ఆదివాసి దళిత బహుజన పేద వర్గాలకు విద్య అందే అవకాశం ఉందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ని మేడారంలో నిర్మించడం వలన మేడారం కు ట్రైన్ సౌకర్యం వస్తున్నందున, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులకు ఉపయోగకరం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తాడ్వాయి మండలం లోని మేడారం ప్రాంతం లో ఉన్న ప్రభుత్వ భూమి నీ పరిశీలించి, యునివర్సిటీ ఏర్పాటు కు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కామరం(పిటి) సర్పంచ్ రేగ కల్యాణి, ఆదివాసి నాయకులు ఇర్ప సారంగపాణి దొర, పోలెబోయిన రాకేష్, మాజీ తుడుందెబ్బ నేత సోలం వెంకటేశ్వర్లు, దళిత, బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌పై వీడియో కాన్ఫరెన్స్

**నవతెలంగాణ-కోల్ బెల్ట్**



కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2 నుండి 31 వరకు స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 3.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంపై డైరెక్టర్లు ఎన్ వి కే శ్రీనివాస్ (ఆపరేషన్స్), వెంకటేశ్వర రెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జిఎంలు, నోడల్ అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచవలసిన కార్యాలయాలు, సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరైన పద్ధతులలో రికార్డులను భద్రపరచడం తదితర అంశాలపై అధికారులతో చర్చించి, తగు సలహాలు ,సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, డీజీఎం (పర్సనల్) తుకారం, ఎన్విరాన్మెంటల్ అధికారి కష్ణ ప్రసాద్, బాలరాజు ఈఈ( సివిల్), డివైపిఎంలు క్రాంతి కుమార్ , శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని బాలుడి మృతి

**నవతెలంగాణ-గణపురం**



అప్పటివరకు తోటి స్నేహితులతో ఆటలాడి పాఠశాల లాస్ట్ బెల్ కొట్టడంతో సంతోషంగా తల్లితో కలిసి ఇంటికి వస్తున్న తరుణంలో ద్విచక్ర వాహనం ఢీకొని మతి చెందిన సంఘటన గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన వెంపటి భువన సుందర్ పద్మలకు ఇద్దరు కుమారు లు చిన్న కుమారుడు వెంపటి సాహిత్ (5) గాంధీ నగర్ గ్రామంలోని సిఎస్ఐ స్కూల్లో ఎల్కేజీ చదువుతున్నాడు. శుక్రవారం పద్మ చిన్న కొడుకును పాఠశాల వద్దకు వెళ్లి ఇంటికి తీసుకు వస్తున్న క్రమంలో అతిగా మద్యం సేవించిన ద్విచక్ర వాహనదారుడు అతి వేగంగా వచ్చి బాలుని ఢీకొట్టడంతో స్పహ కోల్పోయిన బాలుడిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మతి చెందాడు . మతుని తండ్రి వెంపటి భువన సుందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు మతుని తండ్రి గణపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని ఎస్సై సాంబమూర్తి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఆసుపత్రి తరలించారు.

## బాలుడి మృతదేహానికి నివాళులర్పించిన గండ్ర జ్యోతి

**నవతెలంగాణ-గణపురం**

గాంధీనగర్ గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వెంపటి సుందర్ కుమారుడు వెంపటీ సాహిత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మతి చెందగా ఆయన కుటుంబాన్ని వరంగల్ రూరల్ జెడ్పీ చైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించి బాలుడి మతదేహానికి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో భూపాలపల్లి



మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్ గౌడ్. మంద అశోక్ రెడ్డి నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**నవతెలంగాణ-తాడ్వాయి**



ములుగు జిల్లాలోని తాడ్వాయి పోలీస్ స్టేషను ములుగు డిఎస్పి నులువాల రవీందర్ శనివారం ఆకస్మికంగా (అన్యువల్ ఇన్స్పెక్షన్) వార్షిక తనిఖీ నిర్వహించారు. అన్ని రకాల రికార్డులను(కేస్ ఫైల్స్) పరిశీలించారు. స్టేషన్కు వచ్చిన అతి తక్కువ సమయంలోనే పెండింగ్ కేసులను పరిష్కరించి, అందరి మన్నలను పొందుతున్నారని, తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ ను, అలాగే పస్రా సిఐ శంకర్ ను పూల మొక్కలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్ కేసులను త్వరగా విచారణ చేసి, కోర్టుకు పంపి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలన్నారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా గంజాయి, పేకాట, గుట్కా, నక్సలిజం పై ప్రత్యేక నిఘా బెట్టి, ఏజెన్సీలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చేయాలన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై ఓంకార్ యాదవ్ కు సూచించారు. రాబోయే ఎన్నికలు, 2024 మేడారం మహా జాతర విజయవంతం చేసేలా కషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ ఎవరి వర్టికల్ లను వారు సక్రమంగా నిర్వర్తించి, అట్టి వివరాలను ఎప్పటికప్పుడు సి సి టి ఎన్ ఎస్(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్) ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పస్రా సిఐ శంకర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య, పోలీసులు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలోని ఆదివాసి యువకులకు అరుదైన గౌరవం

**నవతెలంగాణ -తాడ్వాయి**

మండలంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన బంధాల గ్రామ పంచాయతీ లోని నర్సాపూర్ (పిఎల్) గ్రామానికి చెందిన మంకిడి సుధాకర్, మంకిడి ఎర్రయ్య అనే ఇద్దరు యువకుల వేస్టేజ్ అనే వ్యాపారం లో ఉత్తమంగా వ్యాపారం, మంచి బిజినెస్ చేసినందుకు శనివారం థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ విదేశాలకు ఫ్లైట్(విమానం) ద్వారా వెళ్లే అరుదైన గౌరవం లభించింది. వారు ఈరోజు శనివారం సెప్టెంబర్ 30 వ తారీఖున బెంగళూరు వెళ్లి అక్కడి నుండి ఫ్లైట్ (విమానం)లో థాయిలాండ్ దేశం లోని బ్యాంకాక్ నగరానికి చేరుకున్నారు. వీరికి అన్ని ఖర్చులు వేస్టేజ్ కంపెనీ భరిస్తుంది. ఎక్కడో మారుమూల ఏజెన్సీలో, దట్టమైన అడవిలో ఉండే ఆదివాసీలు ఫ్లైట్ ద్వారా విదేశాలకు వెళ్లి అవకాశం కలిగినందుకు, వివిధ ఆదివాసి సంఘాల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన వేస్టేజ్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు.

## డివిజన్ స్థాయి గిరిజన క్రీడలకు సమాయత్తం

**నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ**

ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గహాల బాల బాలికల గిరిజన డివిజన్ స్థాయి క్రీడోత్సవాలను ఈనెల 12న నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పోచం తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ డీడీ కార్యాలయంలో పీడీలు, విద్యాశాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం, భూపాలపల్లి, మహాదేవ్‌పూర్, మల్హర్‌రావు, పలిమెల భూపాలపల్లి డివిజన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలో ములుగు, గోవిందరావుపేట, వెంకటాపురం(ఎం), తాడ్వాయి మండలాల్లోని పాఠశాలల వారీగా మేడారం ఇంగ్లీష్‌మీడియంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాజేడు, వెంకటాపురం(కె) మండలాల్లోని క్రీడలను పేరూరులో క్రీడలకు ఏర్పాటు చేశామన్నారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, మూడు మండలాలను కలిపి చిన్నబోయినపల్లి ఏహెచ్ఎస్ జరగనున్నట్లు తెలిపారు. పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు, పీడీలు ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని డీడీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీఎంఓ రవీందర్, పీడీ ఆదినారాయణ, పీడీ శ్యామలత పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో యువకుల చేరికలు

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**



మండలంలోని సూరారం గ్రామం యువకులు మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాబు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరినట్లు శనివారం పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మంథని నియోజకవర్గంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నీలారపు శ్రీధర్ సూదుల మధుకర్, ముళ్ళ రాజు ముళ్ళ అనిల్ మేకల రాజు పొలం లక్ష్మణ్ సుల్తాన్ సందీప్ నాలం మనోజ్ బి సుల మల్లేష్ లు పార్టీలో చేరిన్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ నాయకులు రవి సాగర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్

**నవతెలంగాణ-మంగపేట**



మండలంలోని ధోమెడ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ధోమెడ గ్రామశాఖ అధ్యక్షుడు చప్పిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య ముఖ్య అతిధిగా హాజరై గ్రామంలో ఇంటింటింకి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించారు. గ్యారెంటీ పథకాల్లో భాగమైన మహిళలకు మహాలక్ష్మి, ఐదు వందలకు గ్యాస్, రైతు భరోసా, గహ జ్యోతి, కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు వంటి అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు అందిస్తుందని యానయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చయ్య, కన్నయ్య, అష్రాఫ్, రామూర్తి, శ్రీనివాస్, మిస్కీన్, సమ్మయ్య, నాగేష్, సత్యం, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీకి మారుపేరు..దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### బీఆర్ఎస్ ఫేక్ విడియోపై కాంగ్రెస్ మండిపాటు

**నవతెలంగాణ-మల్హర్ రావు**

నీతికి,నిజానికి మారుపేరు జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు.శనివారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు పేద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు తోపాటు తన అనుచరులు ఇటీవల ఓ పెక్ వీడియో సష్టించడంపై వారు మండిపడ్డారు. చెల్పూర్ జెన్కో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాట మంథని నియోజకవర్గంలోని కాటారంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా, అట్టి ప్లాంటును రూ.400 కోట్ల స్కామ్ చేసి పక్క నియోజకవర్గం అయిన భూపాలపల్లికి మంత్రి హెూదాలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు తరలించారనడం పూర్తిగా అవాస్తామని,దీన్ని తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్టున్నట్లుగా చెప్పారు.వరంగల్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయించిన చెల్పూర్ లో జెన్కో సంస్థ కేటిపిపి మొదటి విడత 500 మేఘావాట్ల విద్యుత్ ఉత్పాదక కేంద్రమన్నారు.ఇది తెలియని బిఆర్ఎస్ నాయకులు అవాస్తాలు సష్టించడం సిగ్గుచేటన్నారు.చెల్పూర్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందు ప్రభుత్వం, జెన్కో సంస్థ కానీ కాటారంలో థర్మల్ విద్యుత్ ఉత్పాదక కేంద్రం ఏర్పాటు కొరకు కనీస ఆలోచన కుడా చేయలేదన్నారు. తమ నాయకుడు శ్రీదర్ బాబు మచ్చలేని నాయకుడన్నారు. .దుద్దిళ్ల కుటుంబంపై బురద చల్లే ప్రయత్నం చేస్తూ ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రయత్నం చేస్తున్న వాళ్ళమీద,ఈ ఫేక్ వీడియో మీద పోలీస్ అధికారులు విచారణ చేసి ఈ ఫేక్ వీడియో క్రియేటివ్ చేసిన వాళ్ళను గుర్తుంచి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐత రాజిరెడ్డి, ఇందారపు చెంద్రయ్య, కేశారపు చెంద్రయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఇందారపు ప్రభాకర్, బూడిద రాజా సమ్మయ్య,



దుర్గాప్రసాద్, సతీష్,మొగిలి పాల్గొన్నారు.

## ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్ ట్రైనింగ్ జీరో హార్మ్ ప్రొడక్షన్ కు దోహదపడుతుంది

**నవతెలంగాణ-కోల్ బెల్ట్:**

ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ ట్రెనింగ్ ప్రోగ్రాం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ 2017 నిబంధనల ప్రకారం జీరో హార్మ్ ప్రొడక్షన్ కి దోహదపడుతుందని భూపాలపల్లి ఏరియా జీయం బళ్లారి శ్రీనివాస రావు అన్నారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీవీటీసీ కార్యాలయంలో 12 రోజుల పాటు శిక్షణా తరగతులు జరగగా , శనివారం జరిగిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ ట్రెనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరాలకు ఒకసారి గనులలో విధులు నిర్వహిస్తున్నటువంటి మైనింగ్ సర్దార్లకు , ఓవర్ మెన్ లకు , మెకానికల్ ఫోర్మెన్లకు, ఎలక్ట్రికల్ ఫోర్మెన్లకు వారి యొక్క నైపుణ్యతను పెంపొందించుకొనుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బండి వెంకటయ్య, డీజీఎం (పర్సనల్ )తుకారం, జివిటిసి మేనేజర్ రామన్ పాఠక్, జివి టి సి ట్రెనింగ్ సూపర్వైజర్లు చంద్రరావు, రమేష్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్ పోను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**



ఈనెల 6,7,8 తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షియన్ హాల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మరియు ఫొటోటెక్ సంస్థ వారు నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ కోరారు శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ రామ్ నర్సింహారెడ్డి తో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ రంగంలో మారుతున్న నూతన టెక్నాలజీని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవడానికి ట్రేడ్ ఎక్స్పోలు దోహద పడతాయని తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని జిల్లా లోని అన్ని మండలాల ఫోటో %డ% విడియో గ్రాఫర్ లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మండల ఫొటోగ్రాఫర్లు నూతల రవికుమార్, గోపరాజు రాజు, రంగు రవీందర్, కారుకురి సతీష్, కోరే సదానందం, మాదాసి శ్రీనివాస్, రాచర్ల సుధాకర్, నేరేళ్ళ శ్రీనివాస్, అడ్డగట్ల శ్రీనివాస్, కిషోర్, కార్యూరి శ్రీనివాస్, ఇమ్రాన్, సాగర్, మలహార్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవో ద్వారా పెంచిన కమిషన్ వెంటనే అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు గడ్డం రాధాకష్ణ శనివారం మండల కేంద్రంలోని ఎం ఎల్ ఎస్ గోదాం ఆవరణలో ఏర్పాటుచేసిన జిల్లా రేషన్ డీలర్ల సమాఖ్య విస్తతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజా పంపిణీలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పుల వల్ల రేషన్ డీలర్ల ఆదాయ భద్రతకు గ్యారంటీ లేదని అన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి సంబంధిత డీలర్ సమక్షంలో సర్కును కాంటా చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేదంటే బస్తాకు ఐదు కిలోల చొప్పున తరుగు వస్తుందని కమిషన్ నుండే హమాలీ ఖర్చు భరించాల్సి వస్తుందని అన్నారు.గోదాం ఇంచార్జ్ రేషన్ డీలర్లను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రతి మండలానికి రెండు రోజులు కేటాయించి ఆ మండలానికి పూర్తి సరుకు పంపించాకే వేరే మండలానికి రెండు రోజులు అలా ప్రతి మండలానికి రెండు రోజులు కేటాయించి సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. తంబింగ్ సిస్టం కాకుండా కాంటాల ద్వారా తూకం చేసి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుగొండ రాజేంద్రప్రసాద్ మహదేవపూర్ కాటారం మహా ముత్తారం రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు కొండారెడ్డి కలీం లక్ష్మణ్ డీలర్లు ఆకుల శ్రీధర్ అజ్మత్ మామిడాల పోచయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మానవత్వమే నాయకత్వం

### చాటిచెప్పిన మనసున్న మారాజు పుట్ట మధు

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో బీఆర్ఎస్ పార్టీ మంథని అసెంబ్లీ అభ్యర్థి పుట్ట మధు మానవత్వాన్ని చాటుకున్నారు.మనసున్న మారాజు గా ప్రజల సాక్షిగా నిరూపించుకున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా పెరాలసిస్ కు గురై పనిచేయలేని నిత్యహాక స్థితిలో సాయం కోసం ఎదురు చూస్తున్న కొయ్యల సురేష్ పోచయ్య కు ప్రజా ఆశీర్వాద యాత్ర ద్వారాశనివారం పుట్ట మధన్న తారస పడ్డారు. తక్షణ ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రభుత్వం నుండి పింఛన్ వచ్చే వరకు నేనే ప్రతి నెల 2వేలు ఆర్థిక సాయంగా అందజేస్తానని పుట్ట మధన్న హామీ ఇచ్చారు.మానవత్వం పరిమళించే మంచి మనసున్న పుట్ట మధన్న లాంటి ఒక మంచి నాయకుడిని చూడలేం అని,అలాంటి నాయకుడిని కాపాడుకోవాలని చేతులెత్తి కోరుతున్నానని కొయ్యల సురేష్ పోచయ్య అన్నారు.ఆయన వెంటటిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావుఎంపిటిసిచల్లా పద్మ ఓదెలుసింగల్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డిటిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## పంటల పరిశీలన

**నవతెలంగాణ-మల్హర్ రావు**

ఖరీఫ్ సీజన్లో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెద్దతుండ్ల,రుద్రారం గ్రామాల్లో ఎంపిక చేయబడిన సర్వే నెంబర్లలో ఏ పంటలు వేశారని శనివారం మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు పంటలు వేసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులతో పంటలు నమోదు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మి అవకతవకలపై రోడ్డు ఎక్కిన చల్వాయి జనం



### న్యాయం జరిగే వరకు పోరాడుతామన్న మహిళలు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

గహలక్ష్మి పథకం పూర్తిగా అవకతవకల మయమై ఉందని శనివారం చల్వాయి ప్రజలు 163 వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అంతేకాక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు టెంట్ వేసి జాబితాను సవరించే వరకు రిలే నిరాహారతులు దీక్షలు చేస్తామని భీష్మించుకున కూర్చున్నారు. ఈ సందర్భంగా చల్వాయి గ్రామ ప్రజలు మాట్లాడుతూ పక్క భవంతులు ట్రాక్టర్లు ఎకరాలకు ఎకరాలు పొలాలు ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలకే గహలక్ష్మి పథకాన్ని వర్తింపజేశారని ఆరోపించారు. అధికారులు తాము సర్వే మాత్రమే చేశామని జాబితా గురించి తమకు తెలియదని చెప్పడం జాబితాను ఎవరు తయారు చేశారో తేటతెల్లం అవుతుందని అన్నారు. గ్రామంలో సుమారు 400 మందికి పైగా గహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకోగా వీరిలో కేవలం 30 మందిని అనర్హుల గురించి 370 మందిని అర్హులుగా పేర్కొంటూ నివేదికలు పంపినట్లు పంచాయతీ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం వచ్చిన జాబితా తమకు ఎలాంటి సంబంధం లేదని అది కలెక్టర్ కార్యాలయం నుండి రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమాధానంతో సంతప్తి చెందని మహిళలు సర్పంచి వచ్చి వార్డు సభ్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఉన్న జాబితాను రద్దుచేసి ప్రకటించాలని అప్పటివరకు తమ నిరసన కొనసాగుతుందని అన్నారు. రాస్తారోకో చేస్తున్న వారిని పసర పోలీసులు సమజాయించి రాస్తారోకోను విరమింపజేశారు. పాకల్లో పూరి గుడిసెల్లో పరదాలు కట్టుకొని కాపురాలు చేస్తున్న వారిని కాదని పక్కా భవనాలు ఉన్న వారిని ఎలా ఎంపిక చేశారని ప్రజలు ఆగ్రహించారు. పంచాయతీ కార్యదర్శి ఒక దశలో సమాధానం చెప్పేందుకు ప్రయత్నించగా తాము దీక్షను విరమించేది లేదని మహిళలు తేల్చి చెప్పారు. అసలైన అర్హులను గుర్తించి గహలక్ష్మి వర్తింపజేసే వరకు తమ ఆందోళన పోరాటాలను ఆపబోమని మహిళలు ముక్తకంఠంతో తెలిపారు.

## పోరాటాన్ని విరమించబోం: ఆశ వర్కర్లు

**నవతెలంగాణ-మంగపేట:**

కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలు సాధించే వరకు సిఐటియు ఆధ్వర్యంలో తాము చేపట్టిన పోరాటాన్ని విరమించబోయేది లేదని ఆశవర్కర్ల మండల శాఖ అధ్యక్షురాలు నాగమణి స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆశావర్కర్లు చేపట్టిన దీక్షలు శనివారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి తెలంగాణా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు ముత్యాలు, ఆశవర్కర్ల మండల అధ్యక్షురాలు నాగమనిలు మాట్లాడుతూ ఆశాల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. ఆశవర్కర్ల న్యాయ మైన డిమాండ్లను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా తమ పోరాటాలను కొనసాగి స్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు రాజు, ఆశాలు, వజ్ర, దేవేంద్రమ్మ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారిని గుర్తించి గృహలక్ష్మి ఇవ్వాలి

### బాలాజీ నగర్ గ్రామస్తులు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



అసలైన అర్హులైన వారిని గుర్తించి గహలక్ష్మి ఇవ్వాలని బాలాజీ నగర్ పంచా యతీ మహిళలు అన్నారు. శనివారం బాలాజీ నగర్ మరియు సంత గూడెం గ్రామానికి చెందిన మహిళలు గహలక్ష్మి అనర్హులకు కేటాయించారంటూ జిల్లా కల ెక్టర్ మరియు మండల తహసిల్దార్ అల్లం రాజకుమార్ కు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మీడియాతో మహిళలు మాట్లాడుతూ బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో పదిమందికి గహలక్ష్మి పేర్లు ప్రకటించగా వీరిలో ముగ్గురు మాత్రమే నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని మిగతా ఏడుగురికి గతంలోనే మంచి గహాలు కలిగి ఉన్నారని అన్నారు. అధికారులు సర్వే జరిపినప్పుడు ఎవరు అర్హులు ఎవరు అనర్హులు కనిపించలేదా అని మహిళలు ప్రశ్నించారు. మేము సర్వే మాత్రమే చేశామని ఎంపిక చేసింది మేము కాదని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సర్వే అధికారులు చేస్తే ఎంపిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేశారా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు తెరిచి గతంలో పక్కా గహాలు ఉన్న వారిని అనర్హులుగా ప్రకటించి వారి స్థానంలో అర్హులైన వారికి గహలక్ష్మి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రేపటి రోజున ఓట్లు ఎలా అడుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు నాగావత్ జ్యోతి పాడియా కవిత అజ్మీర లలిత భూక్య శారద అజ్మీర రాజి బానోత్ సమ్మక్క హట్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ సమావేశం వాయిదా

**నవతెలంగాణ-మల్హర్ రావు**

మండల కేంద్రమైనా తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించాల్సి ఉండగా తాత్కాలికంగా వాయిదా పడింది.తాడిచెర్ల సొసైటీలో దాదాపు 3 వేల మంది రైతులు మండలంలోని ఆయా గ్రామాల సభ్యత్వం పొంది సహకార సంఘములో సభ్యులై ఉన్నారు.అలాగే 300 వందలకు పైగా పంట రుణాలు తీసుకున్న రైతులు ఉన్నారు.వీరికి సరైన సమాచారం సిబ్బంది ఇవ్వకనేమో కానీ సమావేశానికి పీఏసిఎస్ చైర్మన్ తోపాటు పాలకవర్గం మినహా సమస్యలు నిలదీసే సభ్యులు కానీ, తెలుసుకునే రైతులు కానీ హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా వేశారు. త్వరలో పిఏసిఎస్ చైర్మన్ అధ్యక్షతన ఎంసి మీటింగ్ నిర్వహించి,సర్వసభ్య సమావేశం ఎప్పుడు ఏర్పాటు చేస్తారనేది తెలియనుంది.

## గృహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నేతల అత్యుత్సాహం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

గహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నేతలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అశోక్ గహలక్ష్మి పథకం గ్రామస్తులు ఆందోళన చేయడంతో అక్కడికి వచ్చి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికలు ప్రతి గ్రామంలోనూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టారా లేక పార్టీ కార్యకర్తల అభివద్ధికి ప్రవేశ పెట్టారా అనే ప్రశ్నించారు. పక్కఇండ్లు, భూములు ఉన్న బి.ఆర్.ఎస్.నాయకులకు గహలక్ష్మి ఎంపిక చేయడం అప్రజాస్వామికం అన్నారు. కొన్నిచోట్ల పక్కా గహాలున్న సర్పంచులకు వార్డు సభ్యులను ఎంపిక చేయడం పట్ల ఆ పార్టీ వారే ఆ పార్టీ వారిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు.వెంటనే గహలక్ష్మి పథకాన్ని సవరించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన చేయాలి అని, గత ప్రభుత్వాలు అలాగే సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన తొలగించడానికి పథకాలు ప్రవేశ పెట్టారు అవి అందరికీ చేరువయ్యాయని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలన కొరకు కాకుండా పార్టీ సంక్షేమం కొరకు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై గహలక్ష్మి మరియు దళిత బంధు పథకాలను తప్పు దోవ పట్టించిన కలెక్టర్ వెంటనే విడుదల చేసిన జాబితాను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలం అందేలా చర్యలు చేపట్టాలని లేక పోతే ప్రజా సంఘాలు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం అని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఉండే హక్కులు, ప్రతి పక్ష ఎమ్మెల్యేకు లేకుండా చేస్తున్నారని, ప్రజా క్షేత్రంలో గెలిచిన ఎమ్మెల్యేను అవమానపరుస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. మా ఎమ్మెల్యే సీతక్క గెలుపును ఆపలేమని, అధికారులతో ఇలాంటి దొంగ రాజకీయాలు చేస్తున్నాయి అని అన్నారు. ఇలాంటి దొంగ రాజకీయాలు చేస్తే గెలవరు, నిజమైన సేవ చేస్తే గెలుస్తారు కానీ దొంగ రాజకీయాలు చేయకండి అని హిత బోధ చేశారు.ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ తో పాటు ఫీజు రియంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థుల సౌకర్యార్థం సొంతభవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థికి కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు చదువుకు దూరమై పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు స్వామి, రామ్ చరణ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. శనివారం మండలంలోని చల్వాయి ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఒక ఓరియంటేషన్ కార్యక్రమంలో జయదేవ్ పాల్గొని మాట్లాడారు. ములుగు జిల్లాలోని వివిధ యాజమాన్యాల లో విద్యను అభ్యసిస్తున్న 10 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల లోపు గల విద్యార్థులు నవంబర్ నెలలో ములుగు జిల్లా స్థాయిలో నిర్వహించబోయే జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొనే విధంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కళాశాలల అధ్యాపకులు సహకరించాలని కోరారు. 10 నుండి 17 సంవత్సరాలలోపు విద్యార్థులలో శాస్త్రీయ దక్పథాన్ని, శాస్త్రీయ అన్వేషణలను పెంపొందించే విధంగా సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించి ఒక ప్రాజెక్టు రూపంలో తయారుచేసి దానిని నవంబర్ 2023 లో నిర్వహించబోయే జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ లో విద్యార్థుల చేత ప్రదర్శింపజేయాలని సూచించారు. గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో శాస్త్రీయ అన్వేషణను పెంపొందించే దిశగా సహకారం అందించి జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి, రిసోర్స్ పర్సన్ లు రాజేష్, శిరుప సతీష్ కుమార్, జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల నాయకులు పల్లపు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలుపుటకు సిఐటియు మండల కమిటీ నాయకులు పల్లపు రాజు హాజరై సంఘీభావం తెలిపి మాట్లాదరు. జీతభత్యాలు తక్కువ ఇస్తూ పని భారాలు పెంచుతూ ఆశా వర్కర్లను శ్రమ దోపిడీ చేయడం మంచి పద్ధతి కాదని వీరి శ్రమను గుర్తిస్తూ ఇలాంటి విషయాలపై వెంటనే స్పందించి సకాలంలో వీరికి పరిష్కార మార్గం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షాన ఈ నిరవధిక సమ్మెను సమస్యలు పరిష్కరించే వరకు కొనసాగించాలంటూ సూచిస్తూ ఆశా వర్కర్లకు మా సిఐటియు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంచోజు బ్రహ్మచారి జిట్టబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఏటూర్ నాగారం ఐటీడీఏ:**

ఆశాల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమించేది లేదని, సమ్మె ఉధతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావూద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆరవ రోజు సమ్మెలో భాగం 163 వ జాతీయ రహదారిపై శనివారం ఐటిడిఏ ముందు ఆశాలు మానవహారం నిర్వహించారు, అనంతరం దావూద్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆశల న్యాయమైన కోరికలను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు బి.ఎస్.పి ములుగు జిల్లా కమిటీ పక్షాన పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై రాజు, సిహెచ్ రాజు, ఈసం హరికష్ణ, ఏం పెళ్లి వీరస్వామి, గడ్డం బిక్షపతి, చిర్ర రాజు, వి కిషోర్,ఆశ వర్కర్లు సరిత, మాధవి, సునీత, వనజ, భవాని తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి టౌన్:**

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ అన్నారు. శనివారం ఆరవ రోజు జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఆశాలకు మద్దతుగా గణపురం మండలం లక్ష్మీ గణపతి భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు మేకల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆనందం, ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు సెంట్రింగ్ మేస్త్రి అధ్యక్షులు మండల జైపాల్ పెయింటింగ్ అధ్యక్షులు ఎస్కే కాసిం, నాయకులు బొంతు శివ, బంతిని రాజు, లతోపాటు ఆశా వర్కర్లు సుమలత, శారద విజయ, స్వరూప, రమ, లావణ్య వనమాల శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతీ యువకులకు ఆదర్శం సాయి సిద్దు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న యువతి యువకులకు సాయి సిద్దు ఆదర్శంగా నిలవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. శుక్రవారం ముత్తాపూర్ గ్రామానికి చెందిన సాయి సిద్దు ఎంబిబిఎస్ లో సీటు సాధించిన సందర్భంగా ఎస్ఐ మస్తాన్ పసర పోలీస్ స్టేషన్ సిద్దును లో శాలువా తో సత్కరించి 5000 /- నగదును పోత్సాహం గా ఇవ్వటం జరిగింది. ముత్తాపూర్ గ్రామానికి చెందిన వంక నర్సయ్య నిర్మల దంపతుల కుమారుడు అయినటువంటి వంక సాయి సిద్దు పట్టుదలతో కష్టపడి చదివి మారుమూల ఏజెన్సీ గ్రామం లో ఎలాంటి సదుపాయాలు లేకపోయినా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి ప్రతిష్టాత్మకమైన నీట్ ఎక్సామ్ లో రాష్ట్రస్థాయి లో 1430 వ రాంక్ సాధించి సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ డాక్టర్ సీట్ పొందినాడు.కమ్యూనిటీ పొలిసింగ్ లో భాగంగా నిన్న పసర సీఐ శంకర్ మరియు ఎస్ ఐ మస్తాన్ ముత్తాపూర్ గ్రామం కు వెళ్లినపుడు ఈ విషయం తెలుసుకొని అతనిని అభినందించటానికి గాను స్టేషన్ కు అతనిని మరియు అతని తల్లి తండ్రులను పిలిపించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ మస్తాన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు సాయి సిద్దు ను ఆదర్శం గా స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని అన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

### ఏటీడీఓ దేశి రామ్ నాయక్

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని ఏటీడీఓ దేశి రామ్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కర్లపల్లి ఆశ్రమ ఉన్నత ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లి సందర్శించి పాఠశాల,హాస్టల్ కి సంబంధించిన రికార్డులు పరిశీలించారు.విద్యార్థుల డైరీ,టీచర్స్ డైరీ రోజువారీగా పరిశీలించి, విద్యార్థుల హాజరుశాతం పెంచాలని,ప్రధానోపాధ్యాయులు కల్తీ. శ్రీనివాస్ కి సూచించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని,పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని డిప్యూటీ వార్డెన్. బి.బాలు కి తెలిపారు సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరంతో ఉన్న విద్యార్థులను మెడికల్ రూంలో ఉంచాలని ఏ. ఎన్. ఎం ఆదిలక్ష్మి కి సూచించారు క్రీడల్లో సెలక్ట్ అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి త్వరలో జరగబోయే క్రీడల్లో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బయో ప్లాస్టిక్ వాడండి... పర్యవరణాన్ని కాపాడాలి...

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

పరిశుభ్రత, పచ్చదనం, స్వచ్ఛతహి సేవా కార్యక్రమాల్లో భాగంగా బయో ప్లాస్టిక్ వాడి, పర్యవరణాన్ని కాపాడాలని మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం స్వచ్ఛతహిసేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కిరాణ, సోడా తదితర చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు.ఈ క్రమంలో చిరు వ్యాపారం చేసుకునే పులిగంటి శ్రీధర్ వ్యక్తిగతంగా చైతన్యం పొంది తన సోడా బండి వద్ద ప్లాస్టిక్ గ్లాసులకు బదులు బయోడ్రిగ్రేడబుల్ ప్లాస్టిక్ గ్లాసులు వాడుతున్నట్లుగా చెప్పారు.బయో ప్లాస్టిక్ 90 రోజుల్లో భూమిలో కలిసిపోతుందని,ఈ బయో ప్లాస్టిక్ను డిఆర్డిఓ ఆధ్వర్యంలో కె.వీరబ్రహ్మం శాస్త్రవేత్త దీనిని అభివద్ధి చేయడం జరిగిందన్నారు.ఈ బయో ప్లాస్టిక్ తయారీకి క్రూడ్ ఆయిల్ వ్యర్థాలు, మొక్కజొన్న పిండితో వీటిని తయారు చేస్తారని చెప్పారు. వీటి వాడటం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని లేదు. ప్రస్తుతానికి తిరుపతి, యాదగిరి పుణ్యక్షేత్రాలు గ్రీన్ హిల్స్ లక్ష్యంగా ఈ బయో ప్లాస్టిక్ వాడుతున్నట్లుగా వివరించారు.స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ సోడా వ్యాపారి శ్రీధర్ కు పంచాయతీ కార్యదర్శి ఘనంగా సన్మానించారు.

## ఎస్జీఎఫ్ఐ పోటీలలో ఎంజీఎం హై స్కూల్ విద్యార్థుల ఎంపిక

**నవతెలంగాణ-గణపురం**

జయశంకర్ భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియం లో శుక్రవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అంతర్ జిల్లా స్థాయి క్రీడలు కలెక్టర్ భవేష్ మిశ్రా ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు నిర్వహించగా అందులో చెల్పూర్ గ్రామానికి చెందిన ఎంజీఎం హై స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు అండర్ -14 కబడ్డీ విభాగంలో డి. రాహుల్ అండర్ -17 కబడ్డీ విభాగంలో ఇ. దేవేందర్, ఎస్.కె మహబూబ్ హుస్సేన్ అండర్-17 ఖోఖో విభాగంలో బి. వర్షిత, ఇ. కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సతీష్ పుష్పగుచ్ఛం అందజేశారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఈరల్ల మోహన్‌ను విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి, విద్యార్థుల్లో చైతన్యం నింపి క్రీడా స్ఫూర్తిని పెంపొందింపజేసి, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేలా కృషి చేసినందుకు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో టెండర్లు

**నవతెలంగాణ-మహదేవపూర్**

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాలేశ్వరం యొక్క ఆవరణలో వివిధ షాపులు నడుపుకొనుటకు శనివారం దేవస్థాన కార్యాలయం వద్ద టెండర్లు నిర్వహించడం జరిగినవి అందులో టెంకాయ పూజ సామాగ్రి అమ్ముకోను హక్కునకు, పాదరక్షలు లగేజీ బ్యాగులు భద్రపర్చుకునే హక్కు, సులబ్ కాంప్లెక్స్ నడుపుకునే హక్కులకు సరైన పాట వచ్చినందున ఫైనల్ చేయడం జరిగింది. మిగతా(2) టెండర్లకు సరైన పాట రానందున వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ మహేష్, ధర్మకర్తలు కామిడి రామ్ రెడ్డి అరెల్లి సత్యనారాయణ గౌడ్, టెండర్ దారులు పాల్గొన్నారు.

## ఆరు పథకాల అవగాహనపై గడపగడపకు కాంగ్రెస్

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లో అవగాహన పెంచేందుకు శనివారం మండల వ్యాప్తంగా అన్ని క్లస్టర్ల పోలింగ్ బూతుల పరిధిలో నాయకులు గడపగడపకు కాంగ్రెస్ పేరుతో విస్తత ప్రచారం నిర్వహించారు. పసర క్లస్టర్‌లో పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో విస్తత ప్రచారం నిర్వహించారు. పసర గ్రామంలో వార్డు సభ్యునికి, మరియు అంగన్వాడి టీచర్ కు గహలక్ష్మి వర్తింపచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆరు పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన పెంచుతూ అవకాశం కల్పించాలని కోరారు. చల్వాయిలో ఉప సర్పంచ్ తెల్ల ప్రసాద్ ఎంపీటీసీ చాపల ఉమాదేవి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణ చందర్ తదితరులు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆశాల సమ్మె 6వ రోజు

**నవతెలంగాణ-మల్హార్ రావు**

ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం ఐదోవరోజు మండలంలోని ఆశాలు నిరవధిక సమ్మె చేపట్టారు.మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ఆసుపత్రిలో చేరే వరకు,పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల చిన్నారుల వరకు టీకాలు వేయించడం,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,క్షయ వ్యాధులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడం,ప్రాణాంతకమైన కరోనా వైరస్ సేవలందించడం ఇలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి పథకంలో తాము సేవాలందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చేల్పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరహరి భగవాన్ రెడ్డి (85) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. భగవాన్ రెడ్డి కాంగ్రెస్, తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్ర సమితిలో చురుకుగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నాడు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న క్రమంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి నందమూరి రామారావు ప్రభుత్వంలో టిడిపి పార్టీలో చేరారు. 1980 నుండి 88 వరకు సర్పంచ గా పనిచేశాడు. అనంతరం టిఆర్ఎస్ పార్టీలో లో చేరి ఆయన భార్యను సర్పంచ్‌గా గెలిపించుకొని గ్రామ అబివృద్ధికి పాటుపడ్డాడు.

## హరిహర క్షేత్రంలో మహా అన్నదానం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండల కేంద్రంలోని హరిహర క్షేతంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు మాచినేని రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ దాతల సహాయంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి మరియు మండలానికి చెందిన వారే కాకుండా ఇతర జిల్లాలు రాష్ట్ర రాజధాని నుండి కూడా దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్నారని వారు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద ప్రత్యేక పూజ అభిషేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. దాతల కపతో ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిరాటంకంగా కొనసాగించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం సుమారు 500 మంది వరకు భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించవచ్చని సూచించారు.



## కార్మిక వర్గానికి మార్గదర్శి కామ్రేడ్ ముక్తార్ పాషా

### ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు

**నవతెలంగాణ-మట్టెవాడ**

విప్లవ కార్మిక ఉద్యమ నిర్మాణంలో జాతీయ స్థాయికి ఎదిగి కార్మిక వర్గ నాయకత్వంలో జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడి కామ్రేడ్ ముక్తార్ పాషా అమరుడైనడని ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని ఖిల వరంగల్ ఫోర్ట్ రోడ్డు, జన్మభూమి జంక్షన్ సమీపంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ అధ్యక్షత ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముక్తార్ పాషా మూడవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో నూతన కార్మిక చట్టాలు ఏర్పాటు చేయాలని చేసే పోరాటం కంటే గతంలో పోరాడి సాధిస్తున్న కార్మిక హక్కులను చట్టాలను రక్షించుకోవడానికి ఉద్యమించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జే.సీతరామయ్య, రాష్ట్ర నాయకులు ఎండి రాసుద్దీన్, జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, జనం పాటలు కళాకారులు బొడ్డు కుమార్ స్వామి, నలిగంటి విజయపాల్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించుకోవాలి

### డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చుంచు రాజేందర్ అధ్యక్షతన జరిగిన దళిత సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధనకై, సామాజిక న్యాయం, రిజర్వేషన్ల అమలుకై డిసెంబరు 4న నిర్వహించే చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలని సామాజిక విశ్లేషకులు, వీసీకే తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్‌కుమార్ పిలుపు నిచ్చారు. డీవీఎంసీ సభ్యుడు పుట్ట రవి మాట్లా డుతూ దళితులు బానిసలు కాకుండా పాలకులుగా మారాలన్నారు. కేయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాల అమలులో దళితులపట్ల చిత్తశుద్ధితో అమలు చేయడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందని, ప్రతి కుటుంబం తమ తమ పిల్లలను చదువు వైపు మల్లించి, గొప్ప ప్రయోజకులను చేయాలన్నారు. కెవిపియస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర నాయకులు కేడల ప్రసాద్ మాట్లాడుతూ దళితులను మనుషులుగా చూడని సమాజంలో నేటికి వివక్షత కొనసాగడం బాధకరమన్నారు. బీఆర్ఎస్ హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు బండి రజిని మాట్లాడుతూ దళితుల సమగ్రాభివృద్ధికి తీసుకు వచ్చిన పథకలను ప్రతి దళిత కుటుంబం అందుకోని అర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, బీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐతం నగేష్, రమేష్, దళిత సామాజిక నాయకులు మేకల పవన్, బౌతు రాధ, బాగ్య, శ్రీనివాస్, అనిల్, సందిప్, పౌలు, రవి, భారతమ్మ, కమలమ్మ రాధిక, అనుష, రాజు, కిరణ్, స్వామి పాల్గొన్నారు.

## గిరిజనేతరుల పట్టాలను పునరుద్ధరించాలి : ఎమ్మెల్యే

**నవతెలంగాణ-కొత్తగూడ**



కొత్తగూడ మండలంలో 1/70 చట్టానికంటే ముందు ఉన్న గిరిజనేతరుల పట్టాలను బీఆర్ఎస్ వచ్చాక రద్దు చేసిందని వాటిని వెంటనే పునరుద్ధరించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గిరిజనేతర సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ రమాదేవికి శనివారం వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 1968 కంటే ముందున్న పట్టాలు ఎందుకు రద్దు చేశారని తహసీల్దార్ రమాదేవిని సీతక్క ఆడిగారు. తాను కొత్తగా వచ్చానని తనకు ఈవిషయం తెలియదని తహసీల్దార్ సమాదానం ఇచ్చారు. కొత్తగూడ మండలంలో రికార్డుల ప్రక్షాలన పేరుతో గిరిజన, గిరిజనేతరుల పట్టా భూములను అటవీ భూములు అంటూ రద్దు చేశారని సీతక్క తెలిపారు. ఇటీవల జరిగిన ఆటవీహక్కుల సర్వేలో అవి అటవీ భూములు కావని రెవిన్యూభూములని సర్వేయర్లు నిర్ధారించినట్లు వివరించారు. రద్దయిన పట్టాలను వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయ, గిరిజనేతర సంఘం నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయ్, రాంరెడ్డి, వీరన్న, సాంబరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లను అవగాహనతో చేపట్టాలి : కలెక్టర్

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ప్రత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా మార్కెటింగ్ శాఖ ద్వారా చేపట్టే ప్రత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్స్ వ్యాపారస్తులు, సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలోని 3 వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయని కేసముద్రం మార్కెట్ పరిధిలో 3 జిన్నింగ్ మిల్స్, తొర్రుర్‌లో 2, మహబూబాబాద్ పరిధిలో ఒకటి మొత్తంగా 6 జిన్నింగ్ మిల్‌లు ఉన్నాయని వాటిల్లో ప్రత్తి విక్రయాలు జరుగనున్నాయన్నారు. 2022-23 లో ప్రత్తి ని ప్రయివేటు ద్వారానే కొనుగోళ్లు చేపట్టి 2,31,065 క్వింటాళ్ళు రైతుల నుండి కొనుగోలు చేయగా 2023-24 కు 82,580 ఎకరాలలో పండిన ప్రత్తి 5,77,988.32 క్వింటాళ్ళు వస్తుందని అంచనా వేయడం జరిగిందన్నారు. గత సంవత్సరంలో ప్రత్తి మొదటి రకానికి 6,380 రూ. లు ఉండేదని ప్రస్తుతం 7,020కి పెంచడం జరిగిందన్నారు. అలాగే మధ్య రకానికి రూ. 6.080లును రూ.6,620లకు పెంచడం జరిగిందన్నారు. పంటలను విక్రయించే రైతులు తమ బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసుకొని ఉండాలని విజ్ఞప్తి చేశారు. 95 శాతం రైతులు జిల్లాలో బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసుకోవడం జరిగిందని ఐదు శాతం మాత్రమే మిగిలి ఉన్నారని అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్తి కొనుగోళ్ల వివరాలను బ్యానర్ల ద్వారా రైతు వేదికల ద్వారా ప్రత్తి ని పండిస్తున్న గ్రామ పంచాయతీలలో బ్యానర్లను ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం చేయాలని కొనుగోళ్ల కేంద్రాలలో కూడా ఏర్పాటు చేయాలన్నారు. సిసిఐ అధికారులు ప్రత్తి కొనుగోళ్లకు అధికారులను నియమించాలన్నారు.రైతులు ప్రత్తిని కొనుగోళ్ళ కేంద్రాలకు తరలించేటప్పుడు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు విద్యుత్ శాఖ అధికారులు లూజు వైర్ల ను సవరించాలని ఫైరింగ్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని తూనికలు కొలతల అధికారులు మోసాలు జరగకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు అక్టోబర్ నెల ఆఖరిలోగా ప్రణాళిక రూపొందించుకొని నవంబర్ మాసంలో చేపట్టే పత్తి కొనుగోలు సజావుగా నిర్వహించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి జిన్నింగ్ మిల్లుల వ్యాపారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల ద్వారా ప్రొడక్ట్ ఉత్పత్తి చేయాలి : కలెక్టర్

**నవతెలంగాణ-మరిపెడ**

రైతు ఉత్పత్తి సహకార సంఘాల ద్వారానే ప్రోడక్ట్ ఉత్పత్తి చేసుకునే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కె శశాంక్ సూచించారు. శనివారం మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో మానుకోట రైతు ఉత్పత్తుల కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ సభకు కలెక్టర్ శశాంక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎడ్జెర్లలో మానుకోట రైతు ఉత్పత్తిదారుల యొక్క లాభాలా ఏదైనా మన సంగం ద్వారా ప్రొడక్ట్ ఉత్పత్తి చేయాలని అలా చేసినప్పుడే సంఘాలు లాభాల బాటలో ఉంటాయన్నారు. రైతులు సంఘటితంగా ఉండి అవగాహన పరుచుకోవాలని, మీ ద్వారా పది మందికి సహాయం చేసే వారిగా ఉండాలని సంఘానికి ఆయనసూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, జిల్లా హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, మరిపెడ ఏడిఏ శోభన్ బాబు, ఎంపీడీఓ ధన్సింగ్, వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్, రిటైర్డ్ అల్ ఇండియా రేడియో జనరల్ డైరెక్టర్ వేణుదారరెడ్డి, సంఘము డైరెక్టర్ రంగా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ చిత్తలూరి అనుష వెంకన్న, గుర్రపాతండా సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి..!

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేలో కళాశాల ప్రిన్సిపల్ వి. శ్రీనివాసరావు

**నవతెలంగాణ-మరిపెడ**

ప్రభుత్వ జూనియర్ కళాశాల మరిపెడలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డేలో కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో అధ్యాపకుల సేవలను వినియోగించుకున్నట్లయితే ,మంచి భవిష్యత్తును పొందుతారని , ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు మెండుగా ఉన్నాయని, రిజల్ట్ పరంగా కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త దారం నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వ కళాశాల పరంగా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాలను బాగుపరచుకోవాలని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తమతోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందన్నారు. మరొక విశిష్ట అతిథి గర్రెపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల మరిపెడలో చాలా నిబద్ధతతో అధ్యాపకులు పనిచేయటం చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. కళాశాల సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందిస్తున్నారని దీన్ని ప్రతి ఒక్కరం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహబూబాబాద్‌కి చెందిన వ్యాపారవేత్త మల్లికార్జున్ కళాశాల లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.